





# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 9 | వెల : 4 | శనివారం 21 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




## రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం'

### హాజరైన గవర్నర్ వర్మ, సీఎం రేవంత్, మంత్రులు

/హైదరాబాద్, డిసెంబర్ 20: శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం కార్యక్రమం నిర్వహించారు. ఈ తేనీటి విందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులందరినీ రాష్ట్రపతి ముర్ము ఆప్యాయంగా పలకరించారు.



# ధరణి దోపిడికి భూ భారతితో చెక్: రేవంత్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 20: అసలు ధరణిని ముందు కనిపెట్టింది కేసీఆర్ కాదని, 2010లోనే ఒరిస్సాలో ఈ-ధరణి తీసుకొచ్చారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ సభ్యులు సభలో చర్చను పక్కదారి పట్టించేలా చూస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో నేడు జరిగిన భూ భారతి బిల్లు చర్చలో ఆయన మాట్లాడుతూ.. సభా మర్యాదలకు ఉల్లంఘన కలిగించి సభాపతి పైనే దాడి చేస్తామన్న ధోరణిలో బిఆర్ఎస్ సభ్యులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మర్యాద లేకుండా స్పీకర్‌పైనే పేపర్లు విసిరేశారని మండిపడ్డారు. చర్యలు తీసుకునే పరిస్థితులు వచ్చినా స్పీకర్ ఓపికతో వ్యవహరించారని అన్నారు. భూముల కోసం ఎంతో మంది యోధులు త్యాగాలు చేశారు. అధికారం, అహంకారంతో కొంతమంది ఆధిపత్యం కోసం దాడులు చేశారు. భూమి కోసం, భుక్తి కోసం సాయుధ పోరాటం చేశారని గుర్తుచేశారు. భూమి కోసం సకల జనులు పోరాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. చట్టాలతో యజమానుల హక్కులను కాపాడుకుంటూ వస్తున్నట్లు ప్రకటించారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను పీవీ నరసింహా రావు తీసుకొచ్చారన్నారు. ఇందిరా హయాంలో అసైన్‌మెంట్ భూముల పంపిణీ జరిగిందని వివరించారు. యూపీఏ హయాంలోనే భూభారతి పేరుతో దేశవ్యాప్తంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు గుర్తుచేశారు. నిజామాబాద్‌లో పైలెట్ ప్రాజెక్ట్ శ్రీకారం చుట్టారని సీఎం అన్నారు. తెలంగాణలో ప్రతి సమస్య భూమితోనే ముడిపడి ఉందని.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేది కూడా భూమి అన్నారు.కానీ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి మాత్రం రైతులను వారి భూములకు దూరం చేసిందన్నారు. ధరణి వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చాక అనేక అక్రమాలు జరిగాయి అన్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడే దేశాల్లోని సంస్థ చేతికి ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారని అన్నారు సీఎం రేవంత్. ఫిలిప్పీన్స్, సింగపూర్, కెమెన్ హైలాండ్స్, వర్జిన్ హైలాండ్స్ వంటి దేశాలకు రైతుల సమాచారం వెళ్లిందని తెలిపారు.

మిగతా 2లో...

## అసెంబ్లీలో గందరగోళ వాతావరణం

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వాటర్ బాటిళ్లు విసిరారని ఆరోపణ



2లో

## హరియాణా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూత

● తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

హరియాణా, డిసెంబర్ 20: ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా (89) శుక్రవారం కన్నుమూశారు. గురువారం రాత్రి ఆయనకు గుండె పోటురాగా, ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ ఆయనను వైద్యులు రక్షించలేకపోయారని పార్టీ అధికార ప్రతినిధి తెలిపారు. మాజీ ఉపప్రధాని దేవీలాల్ కుమారుడైన ఓం ప్రకాశ్ చౌతాలా హరియాణాకు ఐదు సార్లు (1989 నుంచి 2005 వరకు) ముఖ్యమంత్రిగా పనిచేశారు. హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్



చౌతాలా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. "చౌతాలా చాలా ఏళ్లుగా రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా పని చేశారు. తన తండ్రి దేవీ లాల్ పనులను

మిగతా 2లో...

## ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు

● న్యాయపరంగానే అన్నీ ఎదుర్కొంటాం : కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 20: ఫార్ములా-ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందన్నారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని చెప్పారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హెచ్ఎండీఏ ఒక కార్పొరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైన డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు. హెచ్ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందన్నారు. దానికి ఆ మేరకు స్వతంత్రత



ఉందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ

మిగతా 2లో...

## ఫార్ములా ఈ- రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమే

- అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నాయి
- తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం
- కేటీఆర్ పై టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ విమర్శలు




హైదరాబాద్, డిసెంబర్ 20:ఫార్ములా ఈ-రేస్ కేసులో తాను కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకోవడంపై రియాక్ట్ అయ్యారు టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్. ఫార్ములా ఈ- రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమేనన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నాయన్నారు. తనకు తానే కేటీఆర్ సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక అక్రమ కేసు ఎలా అవుతుందని సూటిగా ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు అయినందున కోర్టులో తేల్చుకోవాలని సూచన చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ఈ-రేస్‌లో హెచ్ఎండీఏ భాగస్వామ్యం కాకపోయినా విదేశీ సంస్థకు ఆనాడు 55 కోట్ల నిధులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అంతేకాదు మూడేళ్ల పాటు రేసింగ్ జరిగేలా 600 కోట్లతో ఒప్పందం జరగలేదా? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. ఫార్ములా ఈ రేస్ వల్ల హైదరాబాద్ ప్రతిష్ట ఏ మాత్రం పెరగలేదన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్ జాములు చేసి ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించారని మండిపడ్డారు. ఆధారాలు కనిపిస్తున్నా అక్రమాలకు పాల్పడలేదని కేటీఆర్ బుకాయించడాన్ని తప్పుబట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీలకు నిధులు మంజూరు ఎలా చేస్తారని అన్నారు. హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో అధికారులు బలిపశువులుగా మారారని చెప్పుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా హుస్సేన్‌సాగర్ చుట్టూ ఫార్ములా ఈ రేసు కోసం 2.8 కి.మీల ప్రత్యేక ట్రాక్‌ను ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. నిబంధనలను అతిక్రమించి ప్రజలను ఇబ్బంది పెట్టడం

మిగతా 2లో...

## మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం

- ప్రస్తుతం 3 కోచ్‌లతో నడుస్తోన్న హైదరాబాద్ మెట్రో రైల్
- 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్న ప్రభుత్వం
- అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన
- ఎల్ అండ్ టీతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడి



హైదరాబాద్, డిసెంబర్ 20: హైదరాబాద్ మెట్రో రైలు కొద్దికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. ప్రయాణికులకు మెరుగైన రవాణా అందిస్తూ రికార్డ్‌లు క్రియేట్ చేస్తోంది. నిత్యం 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో. ఏడేళ్లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో ఎన్నో మైలురాళ్లను క్రియేట్ చేసింది. ఏడేళ్ల క్రితం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారు. సగటున ప్రతిరోజు 4.75 లక్షల మంది మెట్రో ప్రయాణం చేస్తుండగా.. గరిష్టంగా 5.63 లక్షల మంది ప్రయాణికులుగా జర్నీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో కొనసాగుతోంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైళ్లు బ్యాక్ బోన్‌గా ఉంటున్నాయి. ప్రారంభంలో మెట్రో ప్రయాణాలపై అంతగా ఆసక్తి చూపని నగరవాసులు.. ఆ తర్వాత మెల్ల మెల్లగా మెట్రో ప్రయాణం వైపు మొగ్గు చూపారు. ప్రస్తుతం ఎల్బీనగర్-మియాపూర్, నాగోల్-రాయదుర్గం, జేబీఎస్-ఎంజీబీఎస్ మూడు కారిడార్లలో సేవలందిస్తోంది హైదరాబాద్ మెట్రో. ప్రస్తుతం మూడు కారిడార్లలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటోంది. హైదరాబాద్

మిగతా 2లో...

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హరియాణా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేశారు" అని ఎక్స్ వేదికగా మోదీ ట్వీట్ చేశారు. ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపై హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ట్వీట్ చేశారు. 'చౌతాలా మరణం చాలా బాధాకరం. ఆయనకు నా నివాళులు. ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, సమాజానికి సేవ చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు' అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల హరియాణా మాజీ సీఎం, కాంగ్రెస్ నేత భూపేంద్ర సింగ్ హుడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "ఓం ప్రకాశ్ చౌతాలా సీఎంగా ఉన్నప్పుడు నేను లోక్‌సభ సభ్యునిగా ఉన్నాను. మా మధ్య మంచి స్నేహ సంబంధం ఉండేది. చౌతాలా ప్రజలకు ఎంతో సేవ చేశారు. ఆయన ఎప్పుడూ యాక్టివ్?గా ఉండేవారు. ఆయన ఇంత తొందరగా మనల్ని విడిచి వెళ్లిపోతారని నేను ఊహించలేదు. ఆయన చాలా మంచి వ్యక్తి, నాకు పెద్దన్నయ్య లాంటివారు" అని అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మరణవార్త చాలా బాధాకరం. ఆయన హరియాణాకు, దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసు న్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు.

# అసెంబ్లీలో గందరగోళ వాతావరణం

## - బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వాటర్ బాటిళ్లు విసిరారని ఆరోపణ



/హైదరాబాద్, డిసెంబర్ 20: అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అధికార పార్టీ ఎమ్మెల్యే శంకర్ వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. విపక్ష సభ్యులకు చెప్పు చూపించాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఆరో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. సమావేశాలు జరుగుతున్నప్పుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, అక్రమ కేసు పెట్టినప్పుడు ఆయనకు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని హరీశ్ రావు స్పీకర్‌ను కోరారు. దీనికి స్పీకర్ ప్రసాద్ కుమార్ నిరాకరించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి బిల్లుపై చర్చను ప్రారంభించారు. అయితే ఫార్ములా రేస్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్పీకర్ పోడియం వద్ద నిరసనకు దిగారు. దీంతో మంత్రి వెనుక సీట్లో కూర్చున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహంతో ఊగిపోయారు.

తన చైర్‌లోనుంచి లేచి ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైకి వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. కాగా, విపక్ష సభ్యులకు శంకరయ్య చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఫార్ములా ఈ- రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమే

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడమా? బీఆర్ఎస్ నేతల దోపిడీతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీశారని, ఏం చేసినా వారి స్వలాభం కోసమేనన్నారు. ప్రజలు ఛీకొట్టి గద్దె దింపినా అధికారంలో ఉన్నామనే భ్రమలతో కేటీఆర్ బెదిరింపు వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. కేసులో అధికారులకు సహకరించాల్సిన కేటీఆర్, అహంకారంతో విర్రవీగుతూ ఉద్యమకారులంటూ కేసుకు సంబంధం లేని మాటలు చెప్పడంపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్యే మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎన్నికల హామీలపై చర్చ జరగాల్సిందే.. : తలసాని

హైదరాబాద్, డిసెంబర్ 20: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవికాని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆ హామీలపై చర్చ పెట్టాలని తాము కోరామని తెలిపారు. ఇవాళ ఉదయం శాసనసభ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా పాయింట్‌లో తలసాని మాట్లాడారు. ఫార్ములా వన్ రేసు సందర్భంగా అవినీతి జరిగిందంటూ తమ నాయకుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, ఫార్ములా వన్‌పై చర్చ జరగాలని తాము డిమాండ్ చేస్తున్నామని తలసాని వెల్లడించారు.

# ధరణి దోపిడికి భూ భారతితో చెక్: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ధరణి పోర్టల్ నిర్వహణ ఏ కంపెనీ చేతిలోకి వెళ్ళినా సీఈఓ గా గాదే శ్రీధర్ రాజే ఉన్నారని పేర్కొన్నారు. శ్రీధర్ రాజు ద్వారా విదేశాలకు సమాచారాన్ని పంపించారని ఆరోపించారు. అత్యంత సున్నితమైన సమాచారాన్ని విదేశీయుల చేతిలో పెట్టారని.. ఈ తీవ్రమైన నేరానికి పాల్పడిన బాధ్యులకు తప్పకుండా శిక్ష పడాలన్నారు. విదేశాలకు వెళ్లి వివరాలు ఇవ్వాలని కోరినా వారు సహకరించడం లేదని తెలిపారు సీఎం రేవంత్.ధరణి పోర్టల్ తో రైతుల సమాచారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని అన్నారు సీఎం. ఈ పోర్టల్ నిర్వహిస్తున్న సంస్థ సిఈవో గాదే శ్రీధర్ రాజు ద్వారా డేటాను విదేశాలకు పంపించారని పేర్కొన్నారు. అక్కడ వాళ్ళు ఒక్క క్లిక్ కొడితే మన సమాచారం అంతా నాశనం అవుతుందని.. ఇక్కడి సర్వర్లు కూడా క్రాష్ అవుతాయని తెలిపారు. అందుకే మేము అధికారంలోకి రాగానే ఎంతోమంది నిపుణులు, మేధావులు, రైతు నేతలతో చర్చించి ధరణిని రద్దు చేశామని వెల్లడించారు.భూములపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ధరణి పేరుతో ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు.**భూ భారతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం..** భూ భారతి బిల్లుకు తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం లభించింది. ఆర్ఓఆర్ - 2020 ని కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. భూ దస్త్రాలు, యాజమాన్య హక్కుల చట్టం - 2024 పేరుతోనే అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ బిల్లును ప్రవేశపెట్టారు. సభ్యుల చర్చ అనంతరం ఈ బిల్లుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆమోదించారు. ఈ బిల్లుతో ప్రస్తుతం ఉన్న ధరణి రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేయనుంది ప్రభుత్వం. కొత్త చట్టం కింద రికార్డులను నమోదు చేస్తారు. గతంలో రద్దు చేసిన అనుభవదారుడి కాలమ్ ను మళ్లీ తీసుకురానున్నారు.

# ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు

(మొదటి పేజీ తరువాయి)

పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలవదని స్పష్టం చేశారు. లీగల్‌గా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై కోర్టు తేలుస్తుందన్నారు.ఓఆర్ఆర్ లీజు అంశంలో సిట్ ఏర్పాటుపై కూడా కేటీఆర్ స్పందించారు. టీఓటీ పద్ధతి దేశంలో ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు డబ్బును రైతు రుణమాఫీకి ఉపయోగించామని చెప్పారు. ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ అనేక సూచనలు ఇచ్చింది. ఓఆర్ఆర్ నుంచి డబ్బులు సేకరించవచ్చని సూచించింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ రహదారులు నుంచి డబ్బులు సేకరిస్తున్న టీఓటీ తరహాలోనే ఓఆర్ఆర్ లీజు నుంచి డబ్బులను సేకరించాం. ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చినట్టు ఆరోపిస్తున్న రేవంత్ ఆ కంపెనీతో లీజుని ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో ఓఆర్ఆర్ లీజుపై రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన అడ్డగోలు మాటలపై హెచ్ఎండిఏ పరువు నష్టం కేసు వేసింది. ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉంది. ముఖ్యమంత్రి ఓఆర్ఆర్‌పై అనేకసార్లు కుంభకోణం అని మాట్లాడారు. మరి ఆ లీజును ఎందుకు రద్దు చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్, హోంశాఖ మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో సిట్ ద్వారా తన పరిధిలో ఉన్న అధికారులతో వాస్తవాలు ఎలా బయటకు వస్తాయి. తన సొంత శాఖ అధికారులతో దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటకు వస్తాయో రేవంత్ చెప్పాలి. అందుకే ఓఆర్ఆర్ లీజును వెంటనే రద్దుచేసి.. సిట్టింగ్ జడ్జితో కానీ రిటైర్డ్ జడ్జితో కానీ నిష్పాక్షిక విచారణ జరిపించాలి. ఒకవేళ కుంభకోణం జరిగి ఉంటే ఆయాచితంగా లబ్ధి జరిగిన కంపెనీని కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయడం లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించకుంటే ఇది మరొక రాజకీయ కక్ష సాధింపు కేసు అని ప్రజలు అనుకుంటారు. న్యాయమూర్తి ఏర్పాటు చేసే బృందం జాతీయ రహదారుల సంస్థ విధానాలను అధ్యయనం చేయాలని కూడా సూచిస్తాం. మాపై ఆరోపణలు చేసి కక్ష సాధింపుల కోసం మాత్రమే పరిమితం కాకుండా వాస్తవాలు తెలిసేలా మాట్లాడాలి. కోకాపేట భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం అంటున్నారు. స్కామ్ అయితే ఆ భూముల అమ్మకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి' అన్నారు. ఎమ్మెల్యేలకు శిక్షణ ఇచ్చి స్పీకర్, ప్రతిపక్ష సభ్యులపైకి వాటర్ బాటిళ్లు, పేపర్లు విసరడం ఎలా అని శిక్షణ ఇచ్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. దళితుడు అంటూ పదే పదే చెప్పడం స్పీకర్ గౌరవాన్ని తగ్గించేలా చేయడమేనన్నారు.

# మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ, వేగంగా ప్రయాణించేందుకు ఎక్కువ శాతం మెట్రోను ఆశ్రయిస్తున్నారు. వీరితోడు ఉద్యోగులు, విద్యార్థులు సైతం ప్రయాణాలకు ఇష్టపడుతున్నారు. దీంతో మెట్రో రైలులో సైతం విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. బిజినెస్ వేళల్లో కనీసం కాలు నిలపలేని పరిస్థితి. ప్రస్తుతం ట్రైన్లలో కూర్చుని ప్రయాణాలు చేసేందుకు ఏమాత్రం అవకాశం దొరకడం లేదు. ఈ క్రమంలోనే మెట్రో కంపార్ట్‌మెంట్ల సంఖ్య పెంచాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మెట్రో ప్రయాణికుల రద్దీపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైల్ 3 కోచ్‌లతో నడుస్తోంది. కావున రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలన్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెట్రోను 3 కోచ్‌లతో నడిపేందుకు డిజైన్ చేసినట్లు తెలిపిన మంత్రి.. దాన్ని 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. త్వరలోనే ఆరు కోచ్‌లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మెట్రో అధికారులు, ఎల్ అండ్ టీ యాజమన్యంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. కోచ్‌ల పెరిగితే, హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని, కూర్చొని ప్రయాణించే వీలు కలుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఇక మెట్రో సెకండ్ ఫేజ్‌కు కూడా రేవంత్ సర్కార్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే! రెండో దశలో చేపట్టబోయే పనులపై డీపీఆర్ రెడీ అయింది. శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించేందుకు ప్రతిపాదించిన మెట్రో మార్గం.. పలు ప్రత్యేకతల సమాహారంగా ఉండబోతోంది. ఎయిర్‌పోర్ట్ కారిడార్‌లో అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించేలా ప్రణాళిక రెడీ చేశారు. నాగోల్-ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్-కోకాపేట్, ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్-హయత్‌నగర్, మియాపూర్ %-% పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ నిర్మిస్తారు. రెండో దశలో ప్రతి కిలో మీటరుకు రూ.318 కోట్లు ఖర్చు అవుతుంది.

# హైకోర్టులో కెటిఆర్‌కు స్వల్ప ఊరట

- 30 వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశం
- క్వాష్ పిటిషన్‌పై వాదనలు విన్న కోర్టు
- తదుపరి విచారణ 27కు వాయిదా



/హైదరాబాద్, డిసెంబర్ 20: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం.. ఈనెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. అయితే ప్రాథమిక దర్యాప్తు ఇప్పటికే పూర్తయినందున మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని, ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోరారు. 'అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవు. ముఖ్యంగా 13(1)(జీ) సెక్షన్ ఈ కేసుకు వర్తించదు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అనేందుకు ఆధారాలు లేవు. ప్రొసీజర్ పాటించలేదనడం సరైంది కాదు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రాథమిక విచారణ కూడా లేకుండా కేసు పెట్టారు. కేవలం రాజకీయ కక్షసాధింపు కోసమే కేటీఆర్‌పై కేసు పెట్టారు.ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయి. కార్ రేస్ నిర్వహణకు 2022 అక్టోబరు 25న ఒప్పందం జరిగింది. సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్ వెనక్కి తగ్గారు. రేస్ నిర్వహణలో ఇబ్బందుల నివారణకే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇబ్బందులు రాకూడదనే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసిందని వాదించారు. సీజన్-9 వల్ల దాదాపు రూ.700 కోట్ల లాభం వచ్చింది. ఆర్థికశాఖ అనుమతి లేదని ఏసీబీ అధికారులు అంటున్నారు. కార్ రేసింగ్ ఒప్పందాన్ని కొత్త ప్రభుత్వం ఉల్లంఘించింది. కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దయింది. ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదు. సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పులను ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధిపై కేసుకు ముందు ప్రాథమిక విచారణ చేయాలి. 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేటీఆర్ స్పెక్యులేషన్ చేసినట్టు ఎక్కడా పేర్కొనలేదు. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు. కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు' అని కేటీఆర్ తరఫు న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'ఎఫ్ఐఆర్ నమోదు ప్రాథమిక అంశం మాత్రమే. అందులో పేర్కొన్న అంశాలే అంతిమం కాదు. దర్యాప్తులో తేలే విషయాల ఆధారంగా సెక్షన్లు చేరుస్తారు. రెండు నెలల క్రితమే కేసు నమోదుకు నిర్ణయించారు. కేసు నమోదు కోసం గవర్నర్ నిర్ణయానికి పంపారు. గవర్నర్ ఆమోదించాకే కేసు నమోదు చేశారు. ఫార్ములా సంస్థకు డబ్బు విదేశీ కరెన్సీలో చెల్లించారు. దీంతో హెచ్ఎండీఏపై అధిక భారం పడింది. విదేశీ కరెన్సీలో చెల్లింపు కోసం ఆర్‌బీఐ అనుమతి తీసుకోలేదు. ఆర్థికశాఖ అనుమతి కూడా లేదు' అని ఏజీ వివరించారు. గవర్నర్ అనుమతి కాపీని కోర్టు అడగడంతో ఏజీ అందజేశారు. చెల్లింపుల్లో కేటీఆర్ పాత్ర ఏంటని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. కేటీఆర్ పాత్ర ఏంటో దర్యాప్తులో తేలుతుందని ఏజీ తెలిపారు.

# అక్కడ అంబేడ్కర్‌కు.. ఇక్కడ స్పీకర్‌కు అవమానం

- కెటిఆర్ ఎందుకు భయపడుతున్నట్లు
- జైలులో యోగా చేస్తానని చెప్పలేదా
- కేబినేట్ అనుమతి లేకుండా డబ్బులు ఎలా చెల్లిస్తారు
- మంత్రి సీతక్క ఘాటు విమర్శలు
- భారాస ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయాలన్న కాంగ్రెస్



/హైదరాబాద్, డిసెంబర్ 20: పార్లమెంటులో అంబేడ్కర్‌ను, అసెంబ్లీలో దళిత స్పీకర్‌ను అవమానించారని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆమె మాట్లాడారు. క్యాబినెట్ ఆమోదం తీసుకొని ఫార్ములా ఈ-రేసుకు కేటీఆర్ డబ్బులు చెల్లించారా అని ప్రశ్నించారు. ముసుగు వేసుకుని భారాస రాజకీయం చేస్తోందని విమర్శించారు. 'జైలుకు వెళ్లి యోగా చేస్తానన్న కేటీఆర్ ఎందుకు భయపడుతున్నారు. తప్పు చేయకపోతే విచారణ ఎదుర్కొని నిర్దోషిగా బయటికి రావచ్చు కదా? కేటీఆర్ తన సమస్యను రాష్ట్ర ప్రజల సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేని అంశానికి సభలో చర్చ ఎందుకు అని అడిగారు. గవర్నర్ క్లియరెన్స్ ఇచ్చిన కేసుకు సభలో చర్చ అవసరం లేదని చెప్పారు. బీఏసీలో ఫార్ములా ఈ-రేసు మీద చర్చ కోసం భారాస ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వ కేసులు ఎదుర్కొన్న నాయకులు కోర్టుకు వెళ్తే తప్పుపట్టిన ఆయన.. ఇప్పుడు కోర్టు మెట్లు ఎందుకు ఎక్కారు? కేటీఆర్‌కు నిజాయతీ లేదు. లక్షలాది మంది రైతులకు ప్రయోజనం చేకూర్చే భూ భారతి బిల్లుపై చర్చ జరగకుండా అడ్డుకునే కుట్ర చేస్తున్నారు. వాళ్ల భూ కబ్జాల బాగోతం బయట పడుతుందనే ఇలా చేస్తున్నారు. అందరూ చట్టం ముందు సమానులే.. ఫార్ములా ఈ-రేసు కేసులో విచారణ ఎదుర్కోవాల్సిందే' అని సీతక్క చెప్పారు. ఇదిలావుంటే భారాస ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. స్పీకర్‌ను అవమానించిన వారి సభ్యత్వం రద్దుకు డిమాండ్ చేస్తున్నామన్నారు. దళిత వ్యక్తి సభాపతి అయినందునే ఎమ్మెల్యేలు పేపర్లు చింపి విసిరారన్నారు. వారి ప్రవర్తన దురహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. దళితుడైన స్పీకర్‌పై పరుష పదాలతో మాట్లాడారని చెప్పారు. గతంలో సంపత్‌కుమార్ పేపర్ విసిరేస్తే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. భారాస ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని స్పీకర్, సీఎంను కోరుతున్నామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలిపారు. శుక్రవారం తెలంగాణ శాసనసభలో అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. భారాస ఎమ్మెల్యేలు ఫార్ములా ఈ-రేసుపై చర్చకు పట్టుబట్టారు. అది ఒక వ్యక్తికి సంబంధించిన అంశమని స్పీకర్ తెలిపారు. దీంతో భారాస ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా మార్షల్స్ అడ్డుకున్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం





**కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో నాలుగో రోజు సందర్భంగా మహాత్మా గాంధీజీ పూలమాలవేసి వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు అనిల్ కోడలు భావన డీసీసీబీ జిల్లా డైరెక్టర్ గంప వెంకటేష్ కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ సీనియర్ నాయకులు జోగు వీరన్న గ్రామస్తులతో కలిసి ప్రారంభించడం జరిగింది ఎక్వాయిపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ మరియు గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్, డాక్టర్ భావన గారు ప్రారంభించి స్వయంగా 333 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం చేసారు సీనియర్ నాయకుడు జోగు వీరయ్యతో మాట్లాడుతూ వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిబిరం సువర్ణావకాశం అలాగే ప్రైవేట్ దవాఖానలో వేలకు వేల రూపాయలు చెల్లించాలి కానీ ఉచితంగా నాణ్యత మైన మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు అదేవిధంగా గ్రామస్తులు ఉప్పల వెంకటేష్ గారికి దశరథ్ నాయక్ గారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్యాలు, సత్తయ్య, బిక్షపతి, చంద్రయ్య, సాయిలు, వెంకటరెడ్డి, జంగయ్య, నర్సింహ, వెంకటయ్య, సత్యనర్, శేకర్, జగదీష్, శేకర్, శివ, కృష్ణయ్య, అంజయ్య, వంశీ, శంకర్, శ్రీశైలం, సత్యనర్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...!!

## అంబేద్కర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్




**ఇబ్రహీంపట్నం :** భారత పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ , యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయభాను చిబ్ గారి అరెస్టుకు నిరసనగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాళ్ల బాల శివుడు గౌడ్ ,రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షులు చిగురింత దయాసాగర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పోలెమోని రామకృష్ణ యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోరిగే హరికిషన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిలు బొడిగే సాయి కృష్ణ గౌడ్, చేతల్ల సతీష్, సాయి ప్రణీత్,మున్సిపాలిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం, యాచారం మండల అధ్యక్షులు పాశం జయప్రకాష్, మంచాల మండలం ఉపాధ్యక్షులు సింగారం సుమన్, అచ్చన ప్రకాష్, సుధీర్ కుమార్,బురాన్, నాయకులు అయాన్, కళ్యాణ్, కాంగ్రెస్ ఎస్ ఎస్ వి నాయకులు తదితరులు పాల్గొన్నారుమహమ్మద్ ఇబ్రహీం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

## కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా గారు డా.బి.ఆర్ అంబేద్కర్ పైన చేసిన వాక్యాలకు తక్షణమే క్షమాపణ చెప్పాలి



**ఇబ్రహీంపట్నం :** ప్రస్తుతము జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో.. రాజ్యాంగము పై చర్చ సందర్భంగా కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా గారు మాట్లాడుతూ అందరికి ఈ మధ్య అంబేద్కర్ .. అంబేద్కర్ ..అంబేద్కర్ ..అనడము ఫాషన్ అయ్యిందని , అంబేద్కర్ పేరుకు బదులుగా ప్రతివక్షాలు తరుచు దేవుడి పేరు తలుచుకునేటంటే కనీసం స్వర్గానికైనా చేరుకొని ఉండేవారు అని అనడం భారత దేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారిని కించపర్చి , భారత దేశ దళిత ప్రజల మనోభావాలను దెబ్బతీసేవిధంగా మాట్లాడి భారత దేశ ఖ్యాతి గౌరవాన్ని మంటకలిపేలా మాట్లాడిన అమిత్ షా గారు తక్షణమే తాను చేసిన వాక్యాలను అంబేద్కర్ గారి విగ్రహానికి పాదాభివందనాలు చేసి భేషరతుగా అంబేద్కర్ గారికి భారత జాతికి క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా నేను కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తా ఉన్నాను .145 కోట్ల భారతీయుల.. బడుగు బలహీన అట్టడుగు వర్గాల ఆరాధ్య దైవము అంబేద్కర్ గారు . నిరుపేదలకు పేద ప్రజల కొరకు వెనుకబడిన వర్గాల వారికి అతను చేసిన కృషి వలనే ఈరోజు సమాజం లో అసమానతలకు తావులేకుండా విలువలతో కూడిన జీవన ప్రమానాలను కొనసాగిస్తూ.. సాధికారతతో అన్ని రంగాలలో పోటీ పడుతూ ముందుకెళ్తున్నారు . అలాంటి గొప్ప మహా నాయకుడిని అమిత్ షా గారు వ్యంగ్య పరుస్తూ చేసిన వాక్యాలకు గాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి అంబేద్కర్ గారి పైన దళిత జాతి పైన ఏమాత్రము ప్రేమ ఉన్న భారత దేశ గౌరవాన్ని కాపాడాలనుకుంటే తన కేబినెట్ లో నుండి కేంద్ర హోమ్ మంత్రి పదవి నుండి అమిత్ షా గారిని వెంటనే బర్తరఫ్ చేయాలని నేను ఒక భారత జాతి బిడ్డగా అంబేద్కర్ గారి అభిమానిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాను .

## ఏపిలో ఇన్నోవేషన్ యూనివర్సిటీ

**అమరావతి,డిసెంబర్20:** అధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఆవిర్భవిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో డీప్-టెక్‌ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. ఫిజిక్స్ వాలా,యుబెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ఏ- ఫోకస్డ్ ఫస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది.రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ ల్యాబేర్ ఇన్‌స్టిట్యూట్ తో మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లిలోని నివాసం రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు.

# ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు - కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ప్రజల తాగు నీటి కోసం 2017 లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ఎలాంటి సమాచారం అందించకుండా కాంట్రాక్టర్ కూలగొట్టిన తీరును తీవ్రంగా ఖండించిన మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ అనంతరం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిత తనిఖీ చేసి విద్యార్థులకు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హెడ్మాస్టర్ సూచించారు..ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైని ప్రశాంత్ గౌడ్, కొంపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి , ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కావాలి గోపాల్, పూర్ణచంద్రరావు, అశోక్ రెడ్డి, దశరథ్, అంజనేయులు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్, మరియు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కొత్త డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వద్దు పాత మాస్టర్ 2041 ప్లాన్ ముద్దు



వరంగల్ : కొత్త డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వద్దు పాత మాస్టర్ 2041 ప్లాన్ ముద్దు అంటూ వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో ఏనుమాముల మార్కెట్ రోడ్ లో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం...

## కార్మికుల ఆశయం మేరకు అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్



వరంగల్ : మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అజంజాహి కార్మికుల ఆశయం మేరకు అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తా అని మాట ఇవ్వడంపై వామపక్షాల నేతలు హర్షం వ్యక్తం...

## పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించొద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే రీతిలో స్టేషన్ అధికారులు వ్యవహరించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం చిల్పూర్ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ కై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అలాగే ట్రాన్స్పోర్ట్ దొంగతనాల నిర్వహణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని. అలాగే పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నిజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఏ.ఎస్పీ మానాన్ భట్ ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ , సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఐ నవీన్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శ



**వర్ధన్నపేట,డిసెంబర్20( న్యూస్ 9 ):-** ఇటీవలే మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,బీజేపీ నాయకులు అరూరి రమేష్ పరామర్శించారు.వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని ఇల్లంద గ్రామానికి చెందిన జెట్టబోయిన వెంకటయ్య ఇటీవల మరణించగా శుక్రవారం నిర్వహించిన దశ దినకర్మ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**-వర్ధన్నపేటలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మాల మహానాడు నేతలు**



**వర్ధన్నపేట,డిసెంబర్20( న్యూస్ 9 ):-** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె రమేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి,కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సహా ప్రపంచ దేశాలు ఎంతగానో గౌరవించే అంబేద్కర్ పట్ల అమిత్ షా అగౌరవపరిచే విధంగా ప్రస్తావించడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.దేశ ప్రధాని,బీజేపీ జాతీయ అధ్యక్షులు,కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా బేషరతుగా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో పాటు అంబేద్కర్ వాదులకు దళిత సంఘాల నేతలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బెజ్జం పాపారావు, బంగారు వెంకటరమణ,రవి,బందెల ప్రవీణ్,బొగ్గుల కొమ్మాలు,స్వామి, లింగాల రంజిత్,కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థికి వ్యాక్ ఫౌండేషన్ చేయూత

**- ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ**



**వర్ధన్నపేట,డిసెంబర్20( న్యూస్ 9 ):-** తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థికి వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వన్నాల వెంకటరమణ చేయూతనందించారు.వరంగల్ నగరానికి చెందిన మార్గం సత్యం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురై తన కుమారుడు మార్గం చరణ్ పాఠశాల ఫీజు కొరకై సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ను సంప్రదించారు.తన తల్లితో సహా మేనమామ ఇంటి వద్ద కేసముద్రంలో నివాసం ఉంటున్న విషయం తెలుసుకొని మనసు చలించిన వ్యాక్ సమైక్య ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ విద్యార్థి చదువుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉన్నత చదువుల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. డాక్టర్ వన్నాల వెంకటరమణ, సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 600 పై చిలుకు కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం,పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి,వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లల చదువుల కొరకు ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని డాక్టర్ వన్నాల వెంకట రమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్,ప్రధాన కార్యదర్శి భాగం హరిశంకర్,జిల్లా కార్యదర్శి గడల కుమార్, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకులు అపురూప సాయి,తిలక్,చిలువేరు లక్ష్మణ్, నాగపల్లి మధు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం



**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -20 ( న్యూస్ 9):** పార్లమెంటులో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే విధంగా ప్రసంగించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంథని కాంగ్రెస్ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దేశ శాంతి భద్రతులకు విఘాతం కలిగించే విధంగా ప్రసంగించినందుకు వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మంథని మండల అధ్యక్షుడు మంథని రాకేష్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు నాగేల్లి జానీ, ఎస్సీ సెల్ నాయకులు కాసిపేట బాపు, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, నాయకులు రోడ్డ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మన పల్లె మన కుటుంబం నినాదం తో కార్యక్రమం ఎర్రగుంటపల్లె



**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -20 ( న్యూస్ 9):** మంథని నియోజక వర్గం కాటారం మండలం ఎర్రగుంటపల్లిలో శుక్రవారం రోజు గోనే బాపు, గొనే వెంకటస్వామి, తల్లి గొనె సమ్మక్క యొక్క దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం మన పల్లె మన కుటుంబం అనే నినాదంతో చేస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా వారి యొక్క కుటుంబానికి 16,800/- రూపాయలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎర్రగుంటపల్లె లోని పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**మార్చి నాటికీ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి**
**మున్సిపాలిటీ పరిధిలో జీతాలు చెల్లింపు ఆలస్యం కాకుండా చర్యలు**
**పారిశుద్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి,చేరాలరవీందర్, డిసెంబర్ -20 (న్యూస్ 9):** పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... పట్టణాలలో రోడ్ల పై చెత్త లేకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చూడాలని అన్నారు. మంథని, సుల్తానాబాద్ పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మంజూరైన రోడ్లు, డ్రైయిన్, ఇతర అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని , రోడ్డు విస్తరణ మొదలగు అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ పోల్స్ ను విద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పట్టణాలలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పూర్తి స్థాయిలో వసూలు చేయాలని , మున్సిపాలిటీలలో పని చేసే సిబ్బందికి జీతాల చెల్లింపు లేట్ కాకుండా చూడాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అన్నారు.సుల్తానాబాద్ లోని డివైడర్ లలో మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణానికి డంప్ యార్డ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని తహసిల్దార్ తో ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 3వ సారి రాష్ట్ర స్థాయి గణిత సెమినార్ కు జిల్లా ఉపాధ్యాయురాలి ఎంపిక

**- గణిత ఉపాధ్యాయురాలు కే. అనిత కు ప్రత్యేక అభినందనలు**
**- జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి**



**మంథని /పెద్దపల్లి, చేరాలరవీందర్,డిసెంబర్ -20 ( న్యూస్ 9):** రాష్ట్రస్థాయిలో జరిగే గణిత సెమినార్ కు ఎంపికైన పెద్దపల్లి జిల్లా గణిత ఉపాధ్యాయురాలు కే.అనిత ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రాచీన వేద గణితం నుండి నేటి క్వాంటం కంప్యూటర్ ముఖ్య అంశముతో భాగంగా ప్రాచీన భారతీయ గణిత శాస్త్రవేత్తలు చేసిన కృషి వారు కనుగొన్న సూత్రాలు ,నేటి తరగతి బోధనకు ఏ విధంగా అన్వయించాలి , విద్యార్థులను గణితము పట్ల ఏ విధంగా ఆసక్తి కలిగించి వారు గణితంలో ముందంజ ఉండేటట్లుగా చేసే విధానాలు అనే అంశము పై కే.అనిత సెమినార్ పత్రము ఎంపిక కాబడిందని జిల్లా విద్యాధికారి తెలిపారు. వరుసగా రెండవ సారి పెద్దపల్లి జిల్లాకి చెందిన గణిత ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి గణిత సెమినార్ కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎంపిక కాబడిన గణిత ఉపాధ్యాయులు డిసెంబర్ 21న హైదరాబాద్ లోని రాష్ట్ర విధ్యా పరిశోధన సంస్థ లోని గోదావరి భవన్ లో తమ సెమినార్ ప్రదర్శించాల్సి ఉంటుందని అన్నారు. రామగుండం మండలం యుపిఎస్ దుర్గయ్యపల్లి లో దేపూటేషన్ పై తన విధులు నిర్వహిస్తున్న కే.అనిత నిరంతర గణిత విద్యార్థిగా వినూత్న గణితోపకరణాలు చేసే దిశగా ప్రత్యేకత సాధించారని, ఇటీవల జరిగిన జవహర్ లాల్ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024 లో భాగంగా జిల్లా స్థాయిలో ప్రైమరీ విభాగంలో వీరి పాఠశాల నుండి గణిత మోడలింగ్ అండ్ కంప్యూటింగ్ లో ప్రథమ స్థానం గెలుచుకున్నారని, ప్రాథమిక దశ నుండే గణితం పట్ల ఆసక్తిని పెంపొందించే లాగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాదవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నలుగురు మందుబాబులకు అయిదు రోజులు మంచిర్యాల బస్టాండ్ క్లీనింగ్ శిక్ష విధించిన మేజిస్ట్రేట్...

**మంథని /పెద్దపల్లి,చేరాలరవీందర్, డిసెంబర్ -20( న్యూస్ 9):**
మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీ లలో ఇటివల మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారిని రెండో వ అడిషనల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా వారిలో నలుగురు మందుబాబులకు అయిదు రోజులు మంచిర్యాల బస్టాండ్ క్లీనింగ్ 20.12.2024 నుండి 24.12.2024 రోజు వరకు కమ్యునిటి సర్వీస్ లో భాగంగా పనీష్మెంట్ ఇవ్వడం జరిగింది. శుక్రవారం రోజు గత కొద్దీ రోజులుగా పట్టుబడిన 22 మందిని కోర్ట్ లో హాజరు పర్చగా అందులో 14 మందికి ట్రాఫిక్ అసిస్టెంట్ విధులు అయిదు రోజులు( 21 %శీ% 25.12.24) చేయాల్సిందిగా, ఎనిమిది మందికి 17500/- రూపాయలు జరిమానా విధించారు. కావునా వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాల్సిందిగా సూచించడం జరిగినది.

# పలు కార్యక్రమలలో పాల్గొన్న రాష్ట్ర ఐటి మంత్రి సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు

### శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు



**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్-20 ( న్యూస్ 9):** మంథని నియోజకవర్గంలో శుక్రవారం రోజు కాటారం మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ లారీ యజమానుల సంక్షేమ సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని యూనియన్ కార్యాలయం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మంథని మండలం ఖానాపూర్ గ్రామం లో నర్రా లక్ష్మి



-శంకర్ దంపతుల కుమారుడు ప్రశాంత్ - సంగీతల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కేపల్లి గ్రామానికి చెందిన మబ్బు తిరుపతి మంథనిలో ఇటీవల గృహప్రవేశం కాగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. మంథని ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జంజర్ల శైలేందర్ సోదరుడు గణేష్ పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు వెంట మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, పోలు శివ,పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానం

**- అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి..**
**- రాజ్యాంగ నిర్మాతను బీజేపీ ప్రతి సారి హేళన చేస్తోంది.**
**- అమిత్ షా పై చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది.**





**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్-20 (న్యూస్ 9):**
లోకసభ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా డా. బి.ఆర్ అంబేద్కర్ గారి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో, రాష్ట్ర మంత్రు లతో,సహచర ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్.

# ప్రాథమిక విద్య పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**ఓదెల, శ్రీరాంపూర్ మండలం లోని ఉపాధ్యాయులతో కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**మంథని /పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్ -20 ( న్యూస్ 9):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు కల్పించాలని,వారిలో పఠనం ,గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఓదెల ,శ్రీరాంపూర్ మండలాల ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కాఫీ విత్ ఉపాధ్యాయుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో బోధన విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80 శాతం పిల్లలలో పఠన ,గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్ లో ఏడు, ఎనిమిది పీరియడ్స్ ను రెమీడియట్ బోధనను నిర్వహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని మాజీ ఎమ్మెల్యే గులుకోట శ్రీరాములు 103 వ జయంతి వేడుకలు

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**మంథని, చేరాల రవీందర్, డిసెంబర్ -20 (న్యూస్ 9):** మంథని నియోజకవర్గ మొట్టమొదటి శాసనసభ్యులు స్వర్గీయ గులుకోట శ్రీరాములు 103 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ... మంథని నియోజక వర్గానికి మొట్టమొదటి సారి ప్రతినిత్యం వహించిన గొప్ప వ్యక్తి వ్యక్తి అని కొనియాడారు. రజాకార్ల పరిపాలనలో గులుకోట శ్రీరాములు పోరాటం చేసిన గొప్ప నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేల్పుల గట్టయ్య,,తగరం శంకర్ లాల్, పుప్పాల తిరుపతి, ఇర్ఫాన్, ఆసిఫ్ ఖాన్, జంగడి రాజయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల పని తీరు మెరుగు పర్చాలి.....

**- 3 నెలలో మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలులి**
**- ఎన్.పి.ఏ తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు**
**- స్వశక్తి మహిళా సంఘాల పై అధికారులతో సమావేశం నిర్వహించిన**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, చేరాల రవీందర్ డిసెంబర్ -20( న్యూస్ 9):** జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి 9102 మహిళా సంఘాలకు సుమారు 478 కోట్ల రుణాల మంజూరు చేయడం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 3898 సంఘాలకు 322 కోట్ల 68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, నిర్దేశిత లక్ష్యంలో 67.51% రుణాలు మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యంలో పెండింగ్ బ్యాంకు లింకేజీ రుణాలను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.పెద్దపెల్లి జిల్లాలో ఉన్న ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల



గ్రేడింగ్ 3 నెలల కాలంలో పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రేడింగ్ ఈ ఉన్న స్వశక్తి మహిళా సంఘాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని బి, లేదా ఏ గ్రేడింగ్ వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాలలో నూతనంగా మహిళలను జాయిన్ చేయాలని కలెక్టర్ అధికారులకు



తెలిపారు. స్త్రీ నిధి రుణాల రికవరీ పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. ఉభయసభలు నిరవధిక వాయిదా



**హైదరాబాద్:** పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు నేటితో (శుక్రవారం) ముగిశాయి. విపక్ష సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై విపక్ష ఎంపీలు నిరసన వ్యక్తం చేస్తుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్ సభ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని మోదీ కూడా సభలో ఉన్నారు.వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత అమిత్ షా వ్యాఖ్యలపై సభలో విపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు. దాంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఇవాళ్టితో ముగిసినట్లయ్యింది.ఇవాళ ఉదయం ఉభయసభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద .. ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వారు తప్పుపట్టారు. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన షా రాజీనామా చేయాలన్నారు.

## జేపీసీకి జమిలి బిల్లు.. లోక్‌సభలో తీర్మానం ఆమోదం



**న్యూఢిల్లీ:** ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే అంశంపై రూపొందిన జమిలి బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని ఇవాళ లోక్‌సభ తీర్మానం పాస్ చేసింది. సభను నిరవధికంగా వాయిదా వేయడానికి ముందు రెండు బిల్లులను జేపీసీకి పంపేందుకు తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే రెండు రోజుల క్రితం జమిలి ఎన్నికల బిల్లుకు లోక్‌సభలో ఆమోదం దక్కిన విషయం తెలిసిందే. అయితే పార్లమెంటరీ స్థాయి సంఘంలో ఉండే సభ్యుల వివరాలను పంపించాలని రాజ్యసభను మంత్రి కోరారు.సంయుక్త పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీలో మొత్తం 39 మంది ఎంపీలు ఉంటారు. దాంట్లో 27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పీపీ చౌదరీ, ప్రియాంకా గాంధీలు లోక్‌సభ నుంచి ఆ కమిటీలో ఉన్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులపై జేపీసీలో చర్చిస్తారు. ఓ బిల్లు కోసం మాత్రం రాజ్యాంగ సవరణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.

## మానవ తప్పిదం వల్లే కూలిన చాపర్.. జనరల్ బిపిన్ రావత్ మృతిపై లోక్‌సభలో రిపోర్టు



**న్యూఢిల్లీ:** త్రివిధ దళాధిపతి జనరల్ బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో మొత్తం 12 మంది మరణించారు. బిపిన్ రావత్ భార్య మధులిక రావత్ కూడా ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులోని కూనూరులో ఆ ఘటన జరిగింది. ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది. ఆ నివేదికను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు.మానవ తప్పిదం వల్ల ఎంఐ-17 హెలికాప్టర్ కూలినట్లు రిపోర్టులో వెల్లడించారు. 2017 నుంచి 2022 వరకు భారతీయ వైమానిక దళానికి చెందిన 34 ప్రమాదాలు జరిగినట్లు స్టాండింగ్ కమిటీ రిపోర్టులో పేర్కొన్నారు. ఇక 2021-2022లో జరిగిన 9 ప్రమాదాల్లో.. డిసెంబర్ 8వ తేదీన మానవ ప్రమాదం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలిపారు.

## పార్శిల్‌లో వచ్చిన గుర్తుతెలియని మృతదేహం



**పశ్చిమగోదావరి:** ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలంలో విస్తుగొలిపే ఘటన చోటుచేసుకున్నది. మండలంలోని యండగండికి చెందిన ఓ మహిళ ఇంటికి పార్శిల్‌లో గుర్తుతెలియని మృతదేహం వచ్చింది. దీంతో భయాందోళనలకు గురైన మహిళ కుటుంబ సభ్యులు.. పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ నయీం అస్మీ దర్యాప్తు చేస్తున్నారు.ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం క్షత్రియ సేవా సమితికి ఆర్థికసాయం కోసం మహిళ దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సేవాసమితి వారు ఇంటి నిర్మాణం కోసం టైల్స్ అందజేశారు. మరోసారి ఆర్థికసాయం కోసం దరఖాస్తు చేయడంతో విద్యుత్ సామగ్రికి బదులు పార్శిల్‌లో మృతదేహం వచ్చింది. దీంతో వారు పోలీసుకు ఫిర్యాదు చేశారు.

## రాళ్ల గుట్టను ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు..




**నల్లగొండ:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై నందిపాడు సమీపంలో అదుపుతప్పిన కావేరీ ట్రావెల్స్ బస్సు రోడ్డు పక్కనున్న రాళ్ల గుట్టను ఢీకొట్టింది. దీంతో పది మంది ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా దవాఖానకు తరలించారు. బస్సు ఒంగోలు నుంచి హైదరాబాద్‌కు వస్తున్నదని తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ఉన్నారని చెప్పారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో బస్సు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తున్నది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఫార్ములా వన్ రేసుపై అసెంబ్లీలో చర్చ చేపట్టాలి : మాజీ మంత్రి తలసాని



**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవికాని హామీలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆ హామీలపై చర్చ పెట్టాలని తాము కోరామని తెలిపారు. ఇవాళ ఉదయం శాసనసభ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియా పాయింట్‌లో తలసాని మాట్లాడారు.ఫార్ములా వన్ రేసు సందర్భంగా అవినీతి జరిగిందంటూ తమ నాయకుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, ఫార్ములా వన్‌పై వెల్లడించారు.

# కేసీఆర్ బిడ్డలకు పోరాటాలు కొత్తకాదు : మధుసూదనాచారి

**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకునే వరకు పోరాడుతామని మండలిలో విపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. కేటీఆర్ మీద పెట్టిన అక్రమ కేసు తీవ్రంగా నిరసన తెలుపుతున్నామని, దానిపై సభలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని, కేటీఆర్ తన శక్తి మేరకు ప్రపంచ స్థాయి ఫార్ములా-ఈ రేస్ హైదరాబాద్ తెచ్చారని వెల్లడించారు. శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్ కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులు పెట్టేలా ఈ రేస్ చేపట్టారన్నారు. మొదటి రేసు విజయవంతమైందని, రెండో రేసుని ప్రభుత్వం ఆపేసిందని చెప్పారు .హైదరాబాద్‌ను సర్వనాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. ఇప్పటికే




కేటీఆర్‌అన్ని వివరాలు చెప్పారని, ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. చాలా పారదర్శకంగా చెల్లింపులు జరిగాయని వెల్లడించారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతునందుకే ఈ అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో భయానక వాతావరణం కొనసాగుతున్నదని, అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ బిడ్డలకు పోరాటాలు కొత్తకాదని చెప్పారు. ఎలాంటి కేసులైన ధైర్యంగా ఎదుర్కొంటారని స్పష్టం చేశారు.కేటీఆర్‌పై పెట్టిన కేసు అక్రమమని మాజీ మంత్రి మహమూద్ అలీ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ రేస్ తెచ్చారని తెలిపారు. అనుకున్న దానికంటే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. హైదరాబాద్ ఇమేజ్ మరింత పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ తెచ్చారని చెప్పారు. కేటీఆర్ మీద కేసులు పెట్టడం కాదని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రేవంత్ రెడ్డికి సూచించారు.మండలిలో ప్రజాసమస్యలపై పోరాడుతున్నామని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సమస్యలను పక్కనెట్టిన ప్రభుత్వం బిల్లులు ఆమోదించుకుంటున్నదని విమర్శించారు. లగచర్ల రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం ప్రభుత్వ కుట్రలో భాగమన్నారు. లగచర్ల రైతులకు అండగా నిలిచినందుకే ఈ కేసులని, లంబాడీలు, గిరిజనులు ప్రభుత్వ దుతామన్నారు.

# కాసుల వర్షం కురిపిస్తున్న ఫ్యాన్సీ నంబర్లు.. వీటికే ఎక్కువ డిమాండ్!




**హైదరాబాద్:** తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నంబర్లు కోట్లాదీ రూపాయల ఆదాయాన్ని తీసుకొస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఆదాయం రూ.100 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో మొత్తం 56 రవాణా శాఖ కార్యాలయాలుండగా.. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల పరిధిలోనే ఫ్యాన్సీ నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంది.రవాణా శాఖ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.90 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. దాంట్లో కేవలం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 3 జిల్లాల రవాణా శాఖ కార్యాలయాల్లో సుమారు రూ.74 కోట్ల ఆదాయం వచ్చింది. డబ్బున్నవారు ఎక్కువగా ఉండే ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయ పరిధిలో ఫ్యాన్సీ నంబర్లకు విపరీతంగా డిమాండ్ ఉంది.ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం సిరీస్ నంబరు 09 కావటంతో.. ఇక్కడి ఫ్యాన్సీ నంబర్లకు డిమాండ్ అధికంగా ఉంది. 1, 9, 99, 999, 9999 దక్కించుకునేందుకు వాహనదారులు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది 9999 నంబరుకు వేలంలో ఓ వాహనదారుడు రూ.25.5 లక్షలు వెచ్చించారంటే.. ఫ్యాన్సీ నంబర్ల ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్ల కోసం వేలం నిర్వహిస్తోంది. దీంట్లో పాల్గొనేందుకు వాహనదారుల నుంచి ఫీజు వసూలు చేస్తారు. అది రూ.5 నుంచి రూ.50 వేల వరకు ఉంటుంది. అయితే.. ఫీజు రూపంలో చెల్లించే డబ్బు కంటే.. వేలం ద్వారానే ఎక్కువ ఆదాయం వస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్‌లో ప్రత్యేక నంబర్ల కోసం 73 వేల 463 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫీజు రూపంలో రూ.32.57 కోట్లు వస్తే.. వేలం ద్వారా రూ.40.99 కోట్ల ఆదాయం వచ్చింది.తెలంగాణలో 0333, 0666, 0999, 0234, 1234, 0001, 0009, 0003, 0786 నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే.. ఎక్కువమంది 9 నంబర్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కారణంగానే ఖైరతాబాద్ కార్యాలయానికి ఎక్కువ ఆదాయం వస్తోందని చెబుతున్నారు. చాలామంది ప్రముఖులు ఇక్కడే నంబర్లు చూపిస్తున్నారు.

# యూఎస్ వీసా అప్డేట్స్.. అపాయింట్‌మెంట్లకు జనవరి 1 నుంచి కొత్త రూల్స్

**హైదరాబాద్:** యూఎస్ వీసాఇంటర్వ్యూ తేదీల విషయంలో అమెరికా కాన్సులేట్ కీలక సవరణలు చేసింది. ఇకపై ఇంటర్వ్యూ తేదీలను దరఖాస్తుదారుడు ఒకసారి మాత్రమే మార్చుకోడానికి అనుమతిస్తారు. నిర్ణీత ఫీజు చెల్లించి ఒకసారి మాత్రమే అపాయింట్‌మెంట్ తేదీని మార్చుకోడానికి అవకాశం కల్పిస్తారు. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి నూతన నిబంధనలు అమల్లోకి రానున్నాయి.యూఎస్ వెళ్లాలనుకునే వారు. వీసా ఇంటర్వ్యూ కోసం తేదీ నిర్ణయించుకుని అపాయింట్మెంట్ ఎంచుకున్న తర్వాత ఇకపై దానిని ఒక్కసారి మాత్రమే రీ షెడ్యూల్ చేసుకునేలా నిబంధనల్లో మార్పులు చేసినట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం నాన్ ఇమిగ్రెంట్ వీసా ఇంటర్వ్యూ అపాయింట్మెంట్ తేదీ ఖరారయ్యాక మూడుసార్లు రీ షెడ్యూల్ చేసుకోడానికి అనుమతిస్తున్నారు. అపాయింట్‌మెంట్ తేదీలతో పాటు ఇంటర్వ్యూకు హాజరయ్యే కాన్సులేట్ కేంద్రాలను మార్చుకోడానికి అవకాశం కల్పిస్తారు.




ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంతో పాటు హైదరాబాద్, ముంబయి, చెన్నై, కోల్‌కత్తా నగరాల్లో ఉన్న కాన్సులేట్ కార్యాలయాల్లో ఎక్కడైనా వీసా ఇంటర్వ్యూ కేంద్రాన్ని ఎంపిక చేసుకునేందుకు వీలు కలిగేది.ఇకపై ఇలాంటి మార్పులు చేసుకోవాలంటే దరఖాస్తు చేసిన తర్వాత ఒక్కసారి మాత్రమే ఇంటర్వ్యూ తేదీని, హాజరయ్యే ప్రాంతాన్ని మార్చుకోవాల్సి ఉంటుంది. అంతకు మించి మార్పులు చేసుకోవాలంటే తిరిగి నిర్ణీత ఫీజులను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం నాన్ ఇమిగ్రెంట్ వీసా దరఖాస్తులకు ఫీజుగా 185 అమెరికన్ డాలర్లు చెల్లించాల్సి ఉంది. దరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు నూతన మార్పులు చేస్తున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు 2025, జనవరి ఒకటో తేదీ నుంచి అమ లులోకి వస్తాయని వెల్లడించింది.వీసాల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా కొత్త నిబంధనలు ఉప యోగపడతాయని అమెరికా రాయబార కార్యాలయం తెలి పింది. నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా జారీ విధానాలను సరళీ కరిస్తూ బైడెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొత్త నిబం ధనలు 20 25, జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి.

# మురికివాడలో భారీ అగ్ని ప్రమాదం.. మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది..



**హైదరాబాద్:** మురికివాడ భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ గుడిసెలో చెలరేగిన మంటలు క్రమంగా వాడ అంతటా వ్యాపించాయి. దాంతో ఆ మురికివాడ నివాసితులు ఇళ్లు వదిలి ప్రాణభయంతో బయటికి పరుగులు తీశారు. అందరూ చూస్తుండగానే వాడ పూర్తిగా అగ్నికీలల్లో చిక్కుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు.మంటలు తీవ్ర స్థాయిలో ఉండటంతో ఏకంగా 15 ఫైరింజన్‌లను తెప్పించి మంటలను ఆర్పే పనిలో ఉన్నారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని తోప్సియా ఏరియాలోగల మురికివాడలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో మురికివాడ పూర్తిగా అగ్నికి ఆహుతైంది. గుడిసెలన్నీ కాలిపోయి బూడిదగా మారాయి. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఔటర్ రింగ్ రోడ్డు టెండర్లపై సిట్ విచారణకు రేవంత్ ఆదేశం.. అసలు ఏం జరిగింది?



**హైదరాబాద్:** ఔటర్ రింగ్ రోడ్డు కాంట్రాక్టులో జరిగిన అవకతవకలపై.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని దర్యాప్తునకు ఆదేశించారు. ఈ విషయాన్ని ఆయన తెలంగాణ శాసనసభలో ప్రకటించారు. నగరం చుట్టు 158 కిలోమీటర్ల ఉన్న హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్, దాని టోల్ వసూలు, నిర్వహణ ఒప్పందాల్లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇదే వివాదానికి కారణం అయ్యింది. ఇదీ కథ..మే 2023లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలక నిర్ణయం తీసుకుంది. ఓఆర్ఆర్‌కు సంబంధించి 30 సంవత్సరాల టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ కాంట్రాక్టును ఐఆర్బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్‌కు అప్పగించింది. ఈ కాంట్రాక్టు విలువ రూ.7,380 కోట్లు. అయితే.. అంచనా వేసిన ఆదాయం మాత్రం రూ.18,000 కోట్లు. కాంట్రాక్టు అప్పగించిన దానికంటే రూ.11 వేల కోట్లు ఎక్కువ ఆదాయం వస్తుందని అప్పట్లోనే కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. కాంట్రాక్ట్ విలువ, అంచనా వేసిన ఆదాయాల మధ్య గణనీయమైన వ్యత్యాసం ఉంది. దీంట్లో అవినీతి, ఆర్థిక దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. అప్పటి టీపీసీసీ చీఫ్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డితో సహా ప్రతిపక్ష నాయకులు, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వం.. సుమారు రూ.15,000 కోట్ల ఆదాయ నష్టాన్ని కలిగించిందని ఆరోపించారు. ప్రభుత్వం ఒప్పందాన్ని రద్దు చేసి, ఓఆర్ఆర్‌పై నియంత్రణను నిలుపుకుంటే.. రూ.15,000 కోట్ల బ్యాంకు రుణం పొందేందుకు అవకాశం ఉండేదని రేవంత్ వ్యాఖ్యానించారు. అసలు ట్విస్ట్..ఓఆర్ఆర్ కాంట్రాక్టును పొందిన కొద్దికాలానికే ఐఆర్బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.. బీఆర్ఎస్ పార్టీకి రూ.25 కోట్ల విరాళం అందించిందని నివేదికలు బయటకొచ్చాయి. ఈ వ్యవహారం టెండరింగ్ ప్రక్రియపై అనుమానాలను పెంచింది. ఎన్నికల ఫలితాల తర్వాత ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి దీనిపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారు. టెండర్ ప్రక్రియపై అనుసరించిన విధానాలు, ఫైల్ కదలికలతో సహా వివరణాత్మక నివేదికలను సమర్పించాలని ముఖ్యమంత్రి హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆ నివేదిక సంగతి అలా ఉండగానే.. తాజాగా సిట్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే బీఆర్ఎస్ ముఖ్యనేత హరీష్ రావు కోరితేనే సిట్ ఏర్పాటు చేశామని రేవంత్ స్పష్టం చేశారు. దీనిపై హరీష్ రావు స్పందించారు. సిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని, ఆ కాంట్రాక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీ ఇరుకున పడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేవంత్ స్ట్రాటజీ..బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. అటు కేటీఆర్‌పై ఏసీబీ కేసు, ఇటు ఓఆర్ఆర్ వ్యవహారంపై సిట్ ఏర్పాటుతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఐఆర్బీ కేవలం బీఆర్ఎస్‌కు విరాళం మాత్రమే ఇవ్వడం కాకుండా.. ఇంకా ఏదో జరిగిందనే అనుమానాలను కాంగ్రెస్ వ్యక్తం చేస్తోంది. సిట్ విచారణలో దీనికి సంబంధించిన అవకాశం ఉంది.


# పెద్దాపూర్ గురుకులంలో స్టూడెంట్‌కు పాము కాటు... ప్రిన్సిపల్ సస్పెన్షన్..



**హైదరాబాద్:** పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో జరుగుతున్న వరుస ఘటనలతో విద్యార్థులు, పేరెంట్స్ ను భయాందోళనకు గురి చేస్తున్న పాముల భయం చివరకు ప్రిన్సిపల్ సస్పెన్షన్ కు దారి తీసింది. పాములు కోతుల బెడద నుంచి పిల్లలకు రక్షణ కల్పించాలని పేరెంట్స్ డిమాండ్ చేశారు. పిల్లలను ఇంటికి తీసుకెళ్ళడంతో గురుకుల పాఠశాల ఖాళీ అయింది. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాల అంటే ఇప్పుడు పిల్లలతో పాటు పేరెంట్స్ భయపడే పరిస్థితి ఏర్పడింది. నాలుగు మాసాల క్రితం ఆగష్టులో పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా 8వ తరగతి విద్యార్థి ఓంకార్ అఖిల్ పాముకాటుతో ఆసుపత్రిలో చేరాడు. అది జరిగి 12 గంటలు గడవక ముందే మరో విద్యార్థి బోడ యశ్వంత్ ఆసుపత్రి పాలయ్యాడు. ఇద్దరు కోరుట్ల ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. అఖిల్ కుడి చేతి రిస్ట్ వద్ద రెండు కాట్లు ఉండగా వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ పింజర పాము సింటమ్స్ ఉన్నాయని స్పష్టం చేశారు. 24 నుంచి 36 గంటలు గడిస్తే కానీ ఏమి చెప్పలేమని తెలిపారు. యశ్వంత్ కు కాలుకు చేతికి రెండు చోట్ల కాటులా ఉన్నప్పటికీ ఏమి కుట్టిందో తెలియదని చెప్పడంతో భయంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారని వైద్య అధికారులు ప్రకటించారు. స్టూడెంట్స్.. పేరెంట్స్ ఆందోళన..పాము కాటు అనుమానంతో ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రిలో చేరినప్పటికీ ఎవ్వరికీ మాత్రం పాము కనిపించలేదు. ఆ విద్యార్థులు సైతం ఏం కుట్టిందో కూడా తెలియదని అంటున్నారు. వారం రోజుల క్రితం పాము కనిపించిందని విద్యార్థులు చెబుతున్నారు. గతంలో ఇద్దరు మృతి చెందడంతో పేరెంట్స్ భయాందోళన చెందుతున్నారు. పేరెంట్స్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు గురుకుల పాఠశాలకు చేరుకుని ఆందోళనకు దిగారు. అధికారుల పర్యవేక్షణ లోపం, గురుకుల పాఠశాల నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే విద్యార్థులు పాము కాటుకు గురై ప్రాణాల మీద తెచ్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా? అని అధికారులను నిలదీశారు. గురుకులం ముందు జాతీయ రహదారిపై బైఠాయించి నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు సముదాయించి ఆందోళన విరమింప చేశారు. ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేసిన కలెక్టర్...పాముల భయంతో విద్యార్థులు ఇద్దరు ఆసుపత్రి పాలు కావడంతో కలెక్టర్ సత్యప్రసాద్ గురుకుల పాఠశాలను సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల అస్వస్థతపై ఆరా తీశారు. పాములు మాత్రం కనిపించలేదని ప్రస్తుతం ఇద్దరు విద్యార్థులు సేఫ్ గా ఉన్నారని స్పష్టం చేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఎక్కడైనా చిన్న చిన్న గ్యాప్స్ ఉంటే వెంటనే పూడ్చి వేస్తామని తెలిపారు. అనుమతి లేకుండా ప్రిన్సిపల్ మాధవిలత సెలవు పెట్టడాన్ని కలెక్టర్ సీరియస్ గా పరిగణిస్తూ ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. గురుకుల పాఠశాల ఖాళీ...విద్యార్థులు పాము కాటుకు గురైతే ప్రిన్సిపల్ తోపాటు సిబ్బంది సరిగా స్పందించడం లేదని పేరెంట్స్ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యం చేయించకుండా టాబ్లెట్ ఇచ్చి చేతులు దులుపుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి గురుకుల పాఠశాలలో తమ పిల్లలను ఉంచలేమని భయాందోళనతో పేరెంట్స్ పిల్లలను ఇంటికి తీసుకెళ్ళారు. దీంతో గురుకుల పాఠశాల ఖాళీ అయింది. ఓ వైపు విద్యార్థులు ఇంటికి వెళ్లిపోవడం, ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం, ప్రిన్సిపల్ పై సస్పెన్షన్ వేటు పడడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే అరెస్టు...

పాము కాటుతో నాలుగు మాసాల క్రితం ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, తాజాగా మరో ఇద్దరు విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడంతో బిఆర్ఎస్ నిరసన ఆందోళన వ్యక్తం చేసింది. మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ విద్యార్థులు పేరెంట్స్ తో కలిసి ఆందోళనకు దిగారు. బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆసుపత్రిలో ఉన్న విద్యార్థులను పరామర్శించి గురుకుల పాఠశాలకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టు చేసి కోరుట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రస్తుతం గురుకుల పాఠశాల పరిస్థితిని మెరుగుపరిచే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు నుంచి దరఖాస్తుల స్వీకరణ, ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష




**హైదరాబాద్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. విద్యా సంస్థల ఆధ్వర్యంలో పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశమునకై 2025 - 26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన వెలువడింది. తెలంగాణ ప్రభుత్వం బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ ఆ విద్యార్థులకు 21వ శతాబ్దపు సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవటానికి సిద్ధం చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు. మరియు జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనతో విజయవంతంగా నడుస్తున్న ఈ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం 2025 ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని జిల్లాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలలో జరిగే ప్రవేశ పరీక్ష కోసం అభ్యర్థులు దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాల్సి ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కోసం అయా శాఖల వెబ్‌సైట్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ సాంఘిక దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు సూచనలు1. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని తేది 21-12-2024 నుండి 1-2-2025 వరకు ఆన్ లైన్లో రూ.100/- రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి . ఒక ఫోన్ నెంబర్ తో ఒక దరఖాస్తు మాత్రమే చేయవచ్చు. 2. అభ్యర్థికి బదులుగా వేరేవారి ఫోటోలు పెట్టి దరఖాస్తు చేస్తే అలాంటి వారిపై సెక్షన్ 416 ఆఫ్ 1860 ప్రకారం క్రిమినల్ చర్యలు చేపడతారు. 3. విద్యార్థుల ఎంపికకు “ఉమ్మడి జిల్లా” ఒక యూనిట్ గా పరిగణిస్తారు. 4. అభ్యర్థికి మరింత సమాచారం అవసరమైతే లేదా వారికి ఏదైనా సమస్య ఉంటే వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

# వేములవాడలో బ్యాంక్ వద్ద యువకుడి చేతివాటం...వృద్ధుడికి బురిడీ కొట్టించేందుకు ప్రయత్నం



**హైదరాబాద్:** వేములవాడ మున్సిపాలిటి పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన గుడిసె మాణిక్యం యూనియన్ బ్యాంక్ లో రూ. 20 వేలు డ్రా చేశాడు. వాటిని బ్యాంక్ వారు లెక్కించి ఇచ్చినప్పటికీ వాటిని మళ్ళీ లెక్కించాలని ఓ దొంగ వృద్ధుడికి మాయమాటలు చెప్పి మళ్ళీ లెక్కించాలని చెప్పాడు. లెక్కించి ఇస్తానని చెప్పి రూ. 7వేలు తీసుకొని పరారయ్యాడు. అనుమానం వచ్చిన వృద్ధుడు మళ్ళీ డబ్బులు లెక్కించగా 13వేలు మాత్రమే ఉన్నాయి. దీంతో మోసపోయానని గ్రహించి వృద్ధుడు ఆవేదనతో ఆందోళన చెందుతూ బ్యాంక్ మేనేజర్ దృష్టి తీసుకెళ్ళాడు. అప్రమత్తతో పట్టుబడ్డ దొంగ..వృద్ధుడు మాణిక్యం ఆవేదనతో బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ సీసీ కెమెరాల ఫుటేజ్ ను పరిశీలించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. బ్యాంకులో వృద్ధుని చుట్టూ తిరుగుతూ డబ్బులు లెక్కించిన వ్యక్తిని గుర్తించారు. వెంటనే బ్యాంక్ సిబ్బంది రాజేష్ బస్టాండ్ తో పాటు పలు ప్రాంతాలో గాలించారు. సీసీ కెమెరాల్లో గుర్తించిన యువకుడు వైన్ షాప్ వద్ద తచ్చాడడంతో వెంటనే వృద్ధుడి వద్ద డబ్బులు లెక్కించి ఉడాయించిన వ్యక్తేనని గుర్తించారు. పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు. ..వృద్ధుడిని మోసం చేసి డబ్బులతో పారిపోయేందుకు యత్నించి పోలీసులుచేపట్టారు.

# బీఆర్ఎస్ సభ్యులపై బాటిల్, పేపర్ విసిరిన కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్



**హైదరాబాద్:** అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దౌర్జన్యానికి దిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అధికార పార్టీ ఎమ్మెల్యే శంకర్ వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. విపక్ష సభ్యులకు చెప్పు చూపించాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఆరో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. సమావేశాలు జరుగుతున్నప్పుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, అక్రమ కేసు పెట్టినప్పుడు ఆయనకు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని హరీశ్ రావు స్పీకర్‌ను కోరారు. దీనికి స్పీకర్ ప్రసాద్ కుమార్ నిరాకరించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు.
ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి బిల్లుపై చర్చను ప్రారంభించారు. అయితే ఫార్ములా రేస్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్పీకర్ పోడియం వద్ద నిరసనకు దిగారు. దీంతో మంత్రి వెనుక సీట్లో కూర్చున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహంతో ఊగిపోయారు. తన చైర్‌లోనుంచి లేచి ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైకి వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. కాగా, విపక్ష సభ్యులకు శంకరయ్య చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ పూర్తి వీడియోను బయటపెట్టాలన్నారు.

# ఫార్ములా-ఈ కార్ రేస్‌పై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం



**హైదరాబాద్:** ఫార్ములా-ఈ కార్ రేస్‌పై అసెంబ్లీలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఫార్ములా రేస్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తున్నామని తెలిపింది. కార్ రేస్ అంశంపై స్పష్టత ఇస్తామని పేర్కొంది. ప్రపంచస్థాయిలో తెలంగాణ ప్రతిష్టను పెంచే లక్ష్యంతో హైదరాబాద్ నగరానికి తీసుకువచ్చిన పురపాలక శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ ఫార్ములా-ఈ కార్ రేసింగ్ అంశంపై చెల్లించాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.

# సీఎన్‌జీ ట్యాంకర్‌ను ఢీకొట్టిన ట్రక్కు.. పెట్రోల్ బంక్‌లో భారీ అగ్నిప్రమాదం..



**జైపూర్:** రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఓ పెట్రోల్ బంక్ వద్ద ఘోర అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం జైపూర్‌లోని అజ్మీర్ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న సీఎన్‌జీ ట్యాంకర్‌ను మరో ట్రక్ ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్‌లో మంటలు చెలరేగడంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. పక్కనే ఉన్న వాహనాలకు మంటలు వ్యాపించడంతో వాహనాలు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు సజీవ దహనమయ్యారు. మరో మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 22 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. గాయపడిన వారిని సవాయ్ మాన్‌సింగ్ హాస్పిటల్‌కు తరలించారు. వారికి ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో ఆకాశంలో నల్లటి పొగలు కమ్ముకున్నాయి. దీంతో పక్కనే ఉన్న రహదారిపై పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కాగా, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది.

# 37 రోజుల తర్వాత.. జైలు నుంచి విడుదలైన లగచర్ల రైతులు



**సంగారెడ్డి:** వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి చేశారన్న అభియోగాలపై అరెస్టయిన రైతులు విడుదలయ్యారు. 37 రోజులుగా సంగారెడ్డి జిల్లా కంది జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న 17 మంది రైతులు శుక్రవారం ఉదయం బెయిల్‌పై విడుదలయ్యారు. నవంబర్ 11న ఫార్మా విలేజ్ పేరుతో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ కోసం లగచర్ల వెళ్లారు. కార్యక్రమాన్ని రైతులు అడ్డుకున్నారు. రైతులు తమపై దాడి చేశారంటూ కొందరు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేరోజు అర్ధరాత్రి పోలీసులు ఐదు గ్రామాల్లో దొరికిన వారిని దొరికినట్టుగా అరెస్టు చేశారు. అయితే ఇదే కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితోపాటు 24 మంది రైతులకు నాంపల్లి స్పెషల్ కోర్టు ఈ నెల 18న బెయిల్ మంజూరు చేసింది. గురువారం జైలు అధికారులకు ఆలస్యంగా బెయిలు పత్రాలు అందాయి. దీంతో రైతులు విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం జైలు నుంచి బయటకు వచ్చారు. జైలు బయట రైతులకు బీఆర్ఎస్ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అయితే కేసులో ప్రధాన నిందితుడు సురేశ్ సహా మరో ఏడుగురికి బెయిల్ లభించలేదు.

# పోర్న్‌కు ప్రత్యామ్నాయం అవసరం యువతకు వ్యసనంగా మారుతున్న పోర్నోగ్రఫీ



**మాస్కో:** యువతకు వ్యసనంగా మారుతున్న పోర్నోగ్రఫీ సమస్య పరిష్కారానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తనదైన సూచనలు చేశారు. పోర్న్ కంటెంట్‌కు ప్రత్యామ్నాయంగా ప్రజలను ఆకర్షించే మరింత ఆసక్తికరమైన, ఉత్సాహవంతమైన కంటెంట్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం ‘రష్యా టుడే’కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పోర్నోగ్రఫీపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. అడల్ట్ కంటెంట్‌కు రష్యాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నదని, ఇది ప్రపంచమంతటి సమస్య అని అంగీకరించారు. పోర్న్ కంటెంట్‌ను నిషేధించడం అనేది ఈ సమస్య నివారణకు ఒక మార్గమని, అయితే ఆయన అన్నారు.

# భార్యపై 50 మందితో రేప్.. భర్తకు 20 ఏండ్ల జైలు



**పారిస్:** సభ్య సమాజం తలదించుకునేలా భార్య పట్ల అమానుషంగా ప్రవర్తించి, కొందరు అపరిచితులతో భార్యను అనేక ఏండ్లు రేప్ చేయించిన భర్తకు ఫ్రాన్స్‌లోని ఒక కోర్ట్ 20 ఏండ్ల శిక్ష విధించింది. భార్యకు మత్తుమందు ఇవ్వడమే కాక, ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులతో ఆమెపై అత్యాచారం చేయించి, దానిని వీడియో రికార్డింగ్ చేసిన 72 ఏండ్ల డొమినిక్ పెలికాట్ అమానుష చర్యలు వెలుగులోకి రావడంతో ప్రపంచమంతా నివ్వెరపోయింది.ఇలాంటి భర్త కూడా ఉంటాడా ఈసడించింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు డొమినిక్‌కు, అతనితో పాటు దశాబ్దం పాటు సాగిన ఈ అమానుష చర్యలో భాగస్వాములైన మిగిలిన 50 మందికి శిక్ష విధిస్తూ గురువారం తీర్పు చెప్పింది. కోర్టు తీర్పు పట్ల ఫ్రెంచ్ నగరం అవిగ్నాన్‌లో బాధితురాలి బంధువులు, మద్దతుదారులు సంబరాలు జరుపుకున్నారు.'తాను మిగిలిన వారి మాదిరిగా రేపిస్టునని, మిగిలిన వారు కూడా పూర్తి స్పృహతో ఆ పని చేశారని 'విచారణ సందర్భంగా డొమినిక్ వెల్లడించాడు. కాగా, కోర్టు విచారణ సందర్భంగా తన గురించిన వివరాలను గోప్యంగా ఉంచే హక్కు ఉన్నప్పటికీ బాధితురాలు గిసెల్ దానిని తిరస్కరించింది. తన భర్త తీసిన దారుణ వీడియోలను కోర్టులో చూడాలని, అప్పుడే ఇలాంటి దారుణంపై ఇతర మహిళలకు మాట్లాడటానికి అవకాశం కలుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

# కోడిగుడ్డు ధర 21 వేలు!



**హైదరాబాద్:** సాధారణంగా ఓ కోడిగుడ్డు ధర రూ.6-7 ఉంటుంది. అయితే, యూకేలో మాత్రం ఓ కోడిగుడ్డు ఏకంగా రూ.21 వేలకు అమ్ముడు పోయింది. పైగా దీనిని కొనేందుకు ఔత్సాహికులు పోటీ పడ్డారు. అండాకారంలో ఉండే సాధారణ కోడిగుడ్లకు భిన్నంగా గుండ్రంగా ఉండటమే ఈ కోడిగుడ్డు ప్రత్యేకత. ఏమాత్రం తేడా లేకుండా, పూర్తి గుండ్రంగా ఉండే కోడిగుడ్లు చాలా అరుదుగా కనిపిస్తాయని, వంద కోట్ల గుడ్లలో ఒకటి ఇలా ఉంటుందని చెప్తున్నారు.బెర్క్‌షైర్‌కు చెందిన ఎడ్ పౌనెల్ అనే వ్యక్తి మొదట దీన్ని ఒక పబ్‌లో సుమారు రూ.16 వేలకు కొన్నారు. అయితే, అరుదైన ఈ గుడ్డును దాతృత్వ వేలం కోసం వినియోగించాలని నిర్ణయించి ఇవెంటస్ ఫౌండేషన్‌కు విరాళంగా ఇచ్చారు. ఈ ఫౌండేషన్ నిర్వహించిన వేలంలోనే అసాధారణ రీతిలో రూ.21 వేలకు ఈ కోడిగుడ్డు అమ్ముడుపోయింది.

# అందుకే ఆ చట్టం తీసుకువచ్చాం.. మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్:** మంత్రులు అసెంబ్లీలో లేరని మాజీ మంత్రి హరీష్‌రావు అనడం అన్యాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తాను సభలో ఉన్నానని.. గమనించాలని అన్నారు. హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. 2020 ఆర్ఓఆర్ చట్టం వల్ల లక్షలాదిమంది రైతులకు నష్టం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నష్టపోయిన రైతులందరికీ భరోసా కల్పించేలా కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యనే ఆర్ఓఆర్ 2024 చట్టంపై సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెచ్చిన ధరణి లాంటి చట్టం గత రాచరిక పాలనలో ఉండేదన్నారు.

తప్పు ఒకరు చేస్తే శిక్ష మాత్రం అమాయక ప్రజలు అనుభవించారని అన్నారు. ధరణి తప్పుడు రికార్డు వల్ల సిద్దిపేట జిల్లా లో మద్దెల కిష్టయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. ధరణి తెచ్చి దళిత, గిరిజన, మైనార్టీ, బీసీలకు చెందిన వేల ఎకరాల భూములను గత పాలనలో తన్నుకుపోయారని ఆరోపించారు. తాము తెస్తున్న భూభారతి నిజమైన ప్రజల చట్టమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు.

# కలెక్టర్ మానవత్వం.. దివ్యాంగురాలికి రూ.లక్ష సాయం



**హైదరాబాద్:** ఖమ్మం త్రీ టౌన్ జహీర్ పుర చౌరస్తాలో దివ్యాంగురాలు డుంగ్రోత్ కమల నాలుగు చక్రాల బండిపై పల్లీలు అమ్ముకుంటూ కుటుం బాన్ని పోషించుకుంటున్నారు. ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటిస్తున్న సందర్భంలో దివ్యాంగురాలు కమలమ్మ పల్లీ బండి వద్ద కారులో ఆగారు. కలెక్టర్ అంటే ఎవ్వరో తెలియని కమల పల్లీలు కావాలా సార్ అని అడగటంతో ఓ చిరునవ్వు నవ్వారు.దివ్యాంగురాలు కమల కుటుంబ పరిస్థితిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నేను.. మా అమ్మ మాత్రమే ఉన్నాం సార్.. అంటూ తన దుర్భర జీవితాన్ని వివరించింది. స్పందించిన కలెక్టర్.. నీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చి వెళ్లారు. తర్వాత కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు ఫోన్ చేసిన కలెక్టర్, కమలమ్మకు రుణం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో మెప్మా డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బ్యాంక్ తో మాట్లాడి కేవలం ఐదురోజుల్లోనే రూ.1లక్ష వ్యాపార రుణం చెక్కును గురువారం అందించారు. త్వరలో కమలమ్మతో కూరగాయల వ్యాపారం ఏర్పాటు చేసేందుకు కార్యచరణ చేశారు.

# హైకోర్టు చీఫ్ జస్టీస్ బెంచ్ ముందుకు కెటిఆర్ స్వాష్ పిటిషన్




**హైదరాబాద్:** తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరఫు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. అయితే ఈ పిటిషన్ ను డివిజన్ బెంచ్ లో వేయాలని న్యాయమూర్తి కోరారు.. డివిజన్ వెళ్లిన లాయర్లు రిజిస్ట్రీ ని కలవాలని న్యాయమూర్తులు కోరారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్ ను సీజే బెంచ్ ముందు దాఖలు చేశారు. దీనిని విచారించాలా వద్దా అనే విషయంలో ఇప్పటి వరకు సిజె ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.. సిజె బెంచ్ నిర్ణయం కోసం కెటిఆర్ న్యాయవాదులు చూస్తున్నారు.

# రేవంత్ కుట్ర పన్నారు.. బీఆర్ఎస్ నేతల ధ్వజం



**హైదరాబాద్:** మాజీ మంత్రి కేటీఆర్ మీద పెట్టిన అక్రమ కేసుపై సభలో చర్చించాలని డిమాండ్ చేశామని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి అన్నారు. శాసనమండలి మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీల మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా రేస్‌లో కేటీఆర్ మీద పెట్టిన అక్రమ కేసు తీవ్రంగా నిరసన తెలుపుతున్నామని మధుసూదన చారి అన్నారు.కేటీఆర్ మీద పెట్టిన కేసు ఉపసంహ రించుకునేవరకు పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్ విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు మాజీ సీఎం కేసీఆర్ చాలా కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. కేటీఆర్ తనకున్న శక్తి మేరకు ప్రపంచ స్థాయి ఫార్ములా ఈ రేస్ హైదరాబాద్ నగరానికి తెచ్చారని తెలిపారు.తెలంగాణలో విదేశీ పెట్టుబడులు పెట్టేలా ఈ రేస్ చేపట్టారని మధుసూదన చారి అన్నారు.

మొదటి రేసు విజయవంతమైందని.. రెండో రేసును రేవంత్ ప్రభుత్వం ఆపేసిందని చెప్పారు. హైదరాబాద్‌ను సర్వనాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టారని మండిపడ్డారు. అన్ని వివరాలు కేటీఆర్ వివరించారని.. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని చెప్పారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతునందుకే ఈ అక్రమ కేసు పెట్టారని అన్నారు. రాష్ట్రంలో భయానక వాతావరణం, అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని చెప్పారు. కేసీఆర్ బిడ్డలకు పోరాటాలు కొత్తకాదు ఎలాంటి కేసులైన ధైర్యంగా ఎదుర్కొంటారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మధుసూదన చారి అన్నారు.కేటీఆర్‌పై కేసు అక్రమం: మహమూద్ అలీకేటీఆర్ మీద పెట్టిన కేసు అక్రమమని మాజీ హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ రేస్ తెచ్చారని.. అనుకున్న దానికంటే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని గుర్తుచేశారు. హైదరాబాద్ ఇమేజ్ మరింత పెంచేందుకు ఈ రేస్ తెచ్చారన్నారు. రేవంత్ రెడ్డి కేటీఆర్ మీద కేసులు పెట్టడం కాదని.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మహమూద్ అలీ డిమాండ్ చేశారు.కుట్రలో భాగంగానే అక్రమ కేసులు: ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌మండలిలో ప్రజాసమస్యలపై పోరాడుతున్నామని.. సమస్యలను పక్కనపెట్టి బిల్లులు ఆమోదించుకుంటున్నారని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. లగచర్ల రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం ప్రభుత్వ కుట్రలో భాగమేనని చెప్పారు. గిరిజన లగచర్ల రైతులకు అండగా నిలిచినందుకే కేటీఆర్‌పై కేసులు పెట్టారని ఆరోపించారు. లంబాడీలు, గిరిజనులు అంతా ఏకమై ప్రభుత్వం కుట్రలను తిప్పికొడతామని అన్నారు. రేవంత్ రెడ్డికి సరైన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు.

# ఈ కేసుతో బీజేపీకి ఏం సంబంధం



**హైదరాబాద్, డిసెంబర్ 20:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేటీఆర్ తప్పు చేయకుంటే భయమెందుకు అని ప్రశ్నించారు. ఏసీబీ విచారణకు కేటీఆర్ సహకరించాలన్నారు. తన వాదనను కేటీఆర్ న్యాయస్థానంలో వినిపించుకోవచ్చన్నారు. కేటీఆర్ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతోందన్నారు. తప్పు చేయకుంటే న్యాయస్థానమే కేటీఆర్‌కు మినహాయింపు ఇస్తుం దన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డిని అరెస్టు చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై కేసు పెట్టిందన్నారు. ఈ ఇద్దరిపై కేసులతో రాష్ట్రానికి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. ఇద్దరికీ చేతకాకనే మధ్యలో బీజేపీని బద్నాం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌పై ఏసీబీ కేసుతో బీజేపీకి ఏం సంబంధం అని ప్రశ్నించారు. సభను నడపడంలో ప్రభుత్వం విఫలమైందంటూ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి వ్యా?లు చేశారు.కాగా.. ఫార్ములా ఈరేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈరోజు (శుక్రవారం) ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారం అసెంబ్లీని కుదిపే సింది. ఈరేస్‌పై సభలో చర్చకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టు బడ్డారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో సభ మొదలైన కొద్దిసేపటికే వాయిదా పడింది. ఈ రోజు ఉదయం సభ మొదలవగా వాయిదా తీర్మానంపై చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. ఈ ఫార్ములా కార్ రేసింగ్‌పై చర్చ కోసం బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌పై చర్చకు స్పష్టమైన హామీ ఇస్తేనే తాము సహకరిస్తామని అన్నారు. ఇంటికి కొరియర్.. ఓపెన్ చేయగానే డెడ్‌బాడీ..ఒక సభ్యునిపై కేసు పెట్టారని. సభ నడుస్తున్నప్పుడు ఆ సభ్యునికి వాస్తవం చెప్పుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కేటీఆర్‌పై పెట్టింది ముమ్మాటికి అక్రమ కేసే అని హరీష్ రావు అన్నారు. ఫార్ములా ఈరేస్‌పై చర్చ జరపాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడి యంవైపు దూసుకెళ్లారు. దీంతో వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు వాటర్ బాటిల్స్, పేపర్స్ విసు రుకున్న పరిస్థితి. ఒక్కసారిగా సభలో గందరగోళం నెలకనడంతో స్పీకర్ సభను పదిహేను నిమిషాల పాటు వాయిదా వేశారు.

# ఫార్ములా ఈరేస్ కేసు.. ఏసీబీ విచారణ ముమ్మరం



**హైదరాబాద్, డిసెంబర్ 20:** ఫార్ములా ఈరేస్ కేసులో దర్యాప్తును ముమ్మరం చేసింది. ఏసీబీ ప్రధాన కార్యాలయానికి ఏసీబీ డీజీ విజయ్ కుమార్, డైరెక్టర్ తరుణ్ జోషి చేరుకున్నారు. ఫార్ములా ఈరేస్ కేసులో ఏసీబీ నిన్న(గురువారం) ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3గా ప్రైవేటు కంపెనీ సీఈవోను చేర్చుతూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో ఫార్ములా ఈ కార్ రేస్ కేసుపై ఈరోజు (శుక్రవారం) ఏసీబీ విచారణను ప్రారంభించింది. హెచ్ఎండీ, ఆర్థికశాఖకు సంబంధించిన ఫైళ్లను ఏసీబీ తెప్పించుకుని విచారించే అవకాశం ఉంది. విచారణలో భాగంగా ఎమ్ఈయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫిర్యాదుదారుడు ఐఏఎస్ అధికారి స్టేట్‌మెంట్‌ను ఏసీబీ తీసుకోనుంది. ఐఏఎస్ అధికారి దాన కిషోర్ స్టేట్‌మెంట్‌ను కూడా ఏసీబీ విచారణాధికారి రికార్డ్ చేయనున్నారు. వీరి స్టేట్‌మెంట్‌తో మరికొన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.కాగా.. ఫార్ములా ఈకార్ రేస్ కేసులో రూ.55 కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని, విదేశీ కంపెనీకి ఈ నిధులను అప్పనంగా కట్టబెట్టారని ఏసీబీ అధికారులు ఇప్పటికే కొన్ని ఆధారాలను సేకరించారు. కాసేపటి క్రితమే ఏసీబీ డీజీ విజయ్ కుమార్, డైరెక్టర్ తరుణ్ జోషి సమావేశమయ్యారు. ఈ కేసుకు సంబంధించి మరి కొంతమందికి నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి పర్యవేక్షణలోనే విచారణ జరిగే అవకాశం ఉంది. ఒక డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ఐదు మంది సభ్యులు.. ఈకార్ రేసింగ్ వ్యవహారానికి సంబంధించి విచారణ జరపాలని ఏసీబీ భావిస్తోంది.హైకోర్టుకు కేటీఆర్...మరోవైపు ఫార్ములా ఈరేస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నమోదైన కేసును క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై ఈరోజు మధ్యాహ్నం 2:30 గంటల తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. అసలు కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరిస్తుందా లేదా అనే దానిపై మధ్యాహ్నం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ తెలంగాణ హైకోర్టు విచారణకు స్వీకరిస్తే.. ప్రభుత్వ తరపు న్యాయవాది, కేటీఆర్ తరపు న్యాయవాది వాదనలు విన్న తరువాత కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనేది కూడా ఉత్కంఠంగా మారింది. ఒకవేళ కోర్టు విచారణకు నిరాకరిస్తే రేపు(శనివారం) మరోసారి రెగ్యులర్ పిటిషన్‌ను దాఖలు చేసి విచారణ చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది.ఇంటికి కొరియర్.. ఓపెన్ చేయగానే డెడ్‌బాడీ..అయితే ఈరేస్‌లో రూ.55 కోట్ల నిధులు దుర్వినియోగం జరిగాయని.. వీటికి సంబంధించి అప్పటి మంత్రిని కేటీఆర్‌ను విచారణ జరిపితే మరికొన్ని విషయాలు బయటపడతాయని ఏసీబీ స్పష్టంగా చెబుతోంది. ఈ నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించి ఈరోజు ఏసీబీ నోటీసులు ఇస్తుందా.. లేక ఐఏఎస్ అధికారుల విచారణ అనంతరం కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వబోతుందా అనేది తెలియాల్సి ఉంది.

# మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాజకీయ వ్యాఖ్యలు.. చర్యలకు టీటీడీ ఛైర్మన్ ఆదేశాలు



**హైదరాబాద్:** టీటీడీ ప్రతిష్ఠతను దెబ్బతీసేలా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. శ్రీనివాస్ గౌడ్ పై చర్యలకు ఆదేశిస్తున్నామని ఆయన తెలిపారు. తిరుమల పవిత్రతను కాపాడే విషయంలో ఎంతటి వారి విషయంలోనైనా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.టీటీడీ నూతన పాలకమండలి తొలి సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తిరుమల కొండపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. నిన్న ఉదయం తిరుమల శ్రీవారిని శ్రీనివాస్ గౌడ్ దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ

టీటీడీపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజలు, ప్రజాప్రతినిధుల పట్ల టీటీడీ వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు. దేవుడు ముందు అందరూ సమానమేనని వివక్ష చూపడం సరికాదని చెప్పారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యాపారాల్లో, పదవుల్లో ఎక్కువ లబ్ధి పొందుతున్నది ఆంధ్ర వాళ్లేనని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. తెలంగాణపై వివక్ష చూపితే రాబోయే రోజుల్లో తెలంగాణలో ఆంధ్ర వాళ్లకి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఛైర్మన్ తీవ్ర స్థాయిలో ప్రతిస్పందించారు. శ్రీనివాస్ గౌడ్ పై చర్యలకు ఆదేశిస్తున్నట్టు చెప్పారు.

# సింగపూర్‌లో ఉత్సాహంగా కిరణ్ ప్రభ ఇష్టాగోష్టి

**హైదరాబాద్:** శ్రీ సాంస్కృతిక కళాసారథి, సింగపూర్ ఆధ్వర్యంలో కిరణ్ ప్రభ, కాంతి కిరణ్ దంపతులతో ఇష్టాగోష్టి, ఆత్మీయ అభినందన సమావేశం ఉత్సాహంగా జరిగింది. డిసెంబర్ 18వ తేదీన లిటిల్ ఇండియాలోని సరిగమ బిస్ట్రోలో జరిగిన పెద్ద సంఖ్యలో తెలుగు వారు పాల్గొన్నారు.కౌముది మాసపత్రిక సంపాదకులు, కొన్నివందల పరిశోధనాధారిత “టాక్ షో”ల ప్రయోక్త కిరణ్ ప్రభ మాట్లాడుతూ.. సమయాభావం వల్ల ఒక్క 12 గంటలు మాత్రమే సింగపూర్‌లో గడిపే అవకాశం దొరికిందని తెలిపారు. వారం మధ్యలో ఈ కార్యక్రమం నిర్వహించినప్పటికీ ఇంతమంది హాజరవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం చేసిన నిర్వాహకులు రత్నకుమార్ కవుటూరు, సుబ్బు వి పాలకుర్తికి ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 1300 టాక్ షోలను నిర్వహించామని, తెలిసినంతలో ఒక్క మన తెలుగు భాషలో తప్ప వేరే ఏ భాషలో కూడా ఇన్ని విభిన్న రంగాలను ఎంచుకుని రకరకాల సబ్జెక్ట్ లలో ఒక్క మనిషి ఇన్ని టాక్ షోలను చేసింది లేదని పేర్కొన్నారు.



ఇదంతా ఏ ప్రతిఫలాపేక్షా లేకుండా, తెలుగు భాష మీద అభిమానంతో మాత్రమే చేస్తున్న కార్యక్రమం అని వివరించారు. తమ టాక్ షో లను ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్ళే క్రమం ఎలా ఉంటుందో సోదాహరణలతో వివరించారు. ఎంతో మంది వింటున్న కార్యక్రమం కాబట్టి మాట్లాడే ప్రతి పదం నిజ నిర్ధారణతో, ఖచ్చితత్వం ఉండేలా చూసుకుంటానని వివరించారు.కాంతి కిరణ్ మాట్లా డుతూ.. కౌముది పత్రిక ప్రారంభించినప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఇంతమంది అభిమానుల్ని తమకు అందిస్తుందని అస్సలు అనుకోలేదని అన్నారు. ఈ రోజు ఈ కార్యక్రమం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తదుపరి వచ్చిన ఆహూతుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ దాదాపు 2 గంటల పాటు ముఖాముఖి కార్యక్రమంలో నిర్వహించారు.సుబ్బు వి పాలకుర్తి సభా నిర్వహణ గావించిన ఈ కార్యక్రమంలో శ్రీ సాంస్కృతిక కళాసారథి అధ్యక్షులు రత్నకుమార్ కవుటూరు మాట్లాడుతూ.. కిరణ్ ప్రభతో గత మూడు సంవత్సరాలుగా ఆన్‌లైన్ వేదికల ద్వారా పరిచయం ఉన్నప్పటికీ.. వారిని సింగపూర్‌లో ఇలా ఇష్టాగోష్టి కార్యక్రమంలో కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వరంగల్ 14 వ డివిజన్ లో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న అభివృద్ధి పనులు



**వరంగల్,:డిసెంబర్ 20**
వరంగల్ 14 వ డివిజన్ సుందరయ్య నగర్ లో సిమెంట్ రోడ్ పనులు పక్కా ప్రణాళికతో జరుగుతున్నవి,సుందరయ్య నగర్ డివిజన్ ప్రెసిడెంట్ సయ్యద్ ఇంతియాజ్ మాట్లాడుతూ ఎం ఎల్ ఏ కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు 14 వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను డివిజన్ అధ్యక్షులు సయ్యాద్ ఇంతియాజ్ పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు, ఈ డివిజన్ అభివృద్ధి పనులలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్థానికులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో14 వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, సుందరయ్య నగర్ గ్రామ అధ్యక్షులు త్రికోవేటి శ్రీనివాస్,డివిజన్ ఇంచార్జ సయ్యాద్ ఇంతియాజ్ ,షేక్ దావూద్ భాష,ఆర్ట్ సిటీ కన్స్ట్రక్షన్ సూపర్వైజర్ రాజు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేసిన బెజ్జూర్ మండల దళిత యువకులు



**కొమురం భీం ఆసిఫాబాద్, బెజ్జూర్: డిసెంబర్ 20,** బెజ్జూర్ మండల కేంద్రంలో దళిత యువకులు అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్లమెంట్ సభలోఅమిత్ షా అంబేద్కర్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన తెలి పారు. అంబేద్కర్నీ అవమాన పరుస్తూ పదేపదే అంబేద్కర్ ని కించపరిచారని అమిత్ షా అనుభవిస్తున్న పదవి అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ద్వారా వచ్చిందని, మొక్కాల్సింది పోయి, అవమానపరచడం తప్పని, మరోసారి పునరావృతం అయినట్లయితే దళిత సంఘాల ఆధ్వర్యంలో దేశం మొత్తం పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల దళిత యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేతిని దిందా గ్రామాల అనుసంధానం బ్రిడ్జి కి లైన్ క్లియర్

**రాష్ట్ర ఫారెస్ట్ పీసీసీఎఫ్ రాకేష్ మోహన్ డోబ్రియల్ ని కలిసిన ఎమ్మెల్సీ దండే విఠల్.**
**దింద వంతెన నిర్మాణానికి పిఆర్ డిపార్ట్మెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కి నిధుల జమ చేసిన వివరాలను పీసీసీఎఫ్ కి తెలిపిన ఎమ్మెల్సీ**




**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 20 :**
హైదరాబాద్ లోని అరణ్య భవన్ లో రాష్ట్ర ప్రిన్సిపాల్ చీఫ్ కాన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి ఆర్ఎం.డోబిర్యాల్ ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ గురువారం కలిసి సిర్పూర్ నియోజకవర్గంలోని ఫారెస్ట్ అనుమతులతో నిలిచిన పలు రహదారుల నిర్మాణ పనులకు అనుమతులు ఇవ్వాలని ముఖ్యంగా నియోజకవర్గం లోని కేతిని గ్రామం నుండి దింద గ్రామాల అనుసంధానం చేసే వంతెన నిర్మాణానికి 65,06,236/- రూపాయలను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కి నిధులు జమ చెయ్యడం జరిగిన విషయాన్ని ఆయనకి తెలియ జేశారు.కావున అట్టి వంతెన నిర్మాణ పనులు మొదలు పెట్టడానికి వర్కింగ్ పర్మిషన్ ఇచ్చి పనులు త్వరితగతిన ప్రారంభించాలని పిసిసిఎఫ్ కి ఎమ్మెల్సీ విన్నవించారు.

# అమితాషా దిష్టి బొమ్మ ను దహనం చేసిన సిర్పూర్ (టి)అంబేద్కర్ సంఘం



**సిర్పూర్ టౌన్ సెంబర్ 19,**
పార్లమెంట్ సమావేశా ల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై హేళనగా వ్యాఖ్యనించ డాన్ని ఖండిస్తూ నిరసనగా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని అంబే ద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ నుండి అమిత్ షా దిష్టిబొమ్మను చెప్పుల దండలు వేసి బస్టాండ్ చౌరస్తా వరకు నిరసనగా ముస్లింలతో కలిసి అంబేద్కర్ సంఘం నాయకులు అమిత్ షా డౌన్ డౌన్, అమితాషాకో హఠావ్ సమిదాన్ బచావో మోది కో బిజెపి కో హటావ్ సమీధాన్ కో బచావో,అమి త్ షా కౌన్ హై మోడీ కౌన్ హై భారత్ కే దుష్మన్ హై ఖబర్దార్ ఖబర్దార్ అమిత్ షా ఖబర్దార్,తడి పార్ అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా బస్టాండ్ చౌరస్తా చేరుకొని అమిత్ షా దిష్టిబొమ్మను చెప్పుల తో కొట్టి దగ్ధం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభి షేకం చేసిన అనంతరం అంబే ద్కర్ సంఘం నాయకులు నాగరాడే నాగరాజు,పిప్రే ప్రభాకర్,దుర్గం ప్రవీణ్ కుమార్,మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న సమాజంలో అలజడి సృష్టించాలని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అమీ త్షా పై తక్షణమే దేశద్రో హం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని అన్నారు.హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యాలను వెం టనే ఉపసంహ రించుకోని,బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, అంబేద్కర్ వాదులు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు కుక్క రోడ్డుపై మలవిసర్జన చేస్తే రూ.1000 జరిమానా



**హైదరాబాద్ :డిసెంబర్ 20, :**హైదరాబాద్లో పెంపుడు కుక్క రోడ్డుపై మలవిసర్జన రూ.1,000 జరిమానా విధిస్తామని తెలిపిన మున్సిపల్ అధికారులుమిగతా మున్సిపల్ ప్రాంతాల్లోనూ ఈ జరిమానా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ శాఖ కమిషనర్ డైరెక్టర్ శ్రీదేవి

# పెద్ద కొడప్గల్ బాలురవసతి గృహ(హెచ్ డబ్ల్యు ఓ) ను విధుల్లో నుంచి తొలగించాలని

**సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ను కోరుతూ విద్యార్థి సంఘం నాయకులు మవురం శ్రీకాంత్ డిమాండ్**



**పెద్ద కోడప్గల్:డిసెంబర్20,**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పెద్ద కోడాప్గల్ మండల పరిధిలోగల ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి నిన్న రాత్రి గురు వారం రోజున బాలుర వసతి గృహంలో భోజనం చేసిన ఇద్దరు విద్యార్థుల అస్వస్థతకు కారణమైన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ను విధుల్లో నుంచి తొలగించాలని బాన్సువాడ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ను తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్ వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ :- రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు వసతి గృహాలను సందర్శిస్తున్నప్పటికీ, ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినప్పటికీ, బాధ్యతారహితంగా మెనూ పాటించని నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న (హెచ్ డబ్ల్యు ఓ)లను జిల్లా అధికారులు పూర్తి బాధ్యతతో పర్యవేక్షించాలని జిల్లా అధికారులను విద్యార్థి సంఘం నాయకులు మావూరం శ్రీకాంత్ కోరుతూ విద్యార్థుల ఉన్నత చదువు కోసం బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ఎంతో శ్రమిస్తుందని ప్రభుత్వ అధికారులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తన ఆవేదనను వ్యక్తం చేశారు.

# కలెక్టర్ మానవత్వం పల్లీలు అమ్ముకునే దివ్యాంగురాలికి రూ.లక్ష రుణం



**ఖమ్మం : డిసెంబర్ 20,** ఖమ్మం త్రీ టౌన్ జహీర్ పుర చౌరస్తాలో దివ్యాం గురాలు డుంగ్రోత్ కమల నాలుగు చక్రాల బం డిపై పల్లీలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషి ంచుకుంటున్నారు. ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటిస్తున్న సందర్భంలో దివ్యాంగురాలు కమలమ్మ పల్లీ బండి వద్ద కారులో ఆగారు. కలెక్టర్ అంటే ఎవ్వరో తెలి యని కమల పల్లీలు కావాలా సార్ అని అడగటంతో... ఓ చిరునవ్వు నవ్వారు. దివ్యాంగురాలు కమల కుటుంబ పరిస్థితిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నేను మా అమ్మ మాత్రమే ఉన్నాం సార్ అంటూ తన దుర్భర జీవితాన్ని వివరించింది. స్పందించిన కలెక్టర్.. నీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటా ఇచ్చి వెళ్లారు. తర్వాత కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు ఫోన్ చేసిన కలెక్టర్, జమలమ్మకు రుణం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో మెప్మా డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బ్యా ంక్ తో మాట్లాడి కేవలం ఐదురోజుల్లోనే రూ.1లక్ష వ్యాపార రుణం చెక్కును గురువారం అం దించారు. త్వరలో కమలతో కూరగాయాల వ్యాపారం ఏర్పాటు చేసేందుకు కార్యచరణ చేశారు.

# అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 20**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో ఈ సంవత్సరం జూన్ నెల నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిషేధిం చిన గుట్కాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి గుట్కాలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా జూన్ నెల నుంచి ఇప్పటివరకు అక్రమంగా గుట్కాలు అమ్ముతున్న వారిలో 44 కేసులలో 59 మందిని అరెస్టు చేయడం జరిగిందని రికవరీ చేసిన గుట్కా విలువ 38,38,152 ? ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా పిడిఎస్ బియ్యం, ఇసుక, గుట్కా, గంజాయి లాంటి వాటితో అక్రమ వ్యాపారాలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, జిల్లాలో అక్రమ వ్యాపారాలను నిరోధించడానికి పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నది అన్నారు. సరిహద్దు వెంట చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేస్తున్నాము అని తెలిపారు. ప్రభుత్వ పంపిణీ బియ్యమును అక్రమ వ్యాపారం చేయడం, ఇసుక అక్రమ రవాణా, గుట్కా వ్యాపారం, గంజాయి రవాణా వినియోగం, జూదం లాంటివి అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్టు కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమ రవాణాకు సహకరిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయి అన్నారు.

# డా.బిఆర్.అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్**

**చెన్నారావుపేట:20 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ: పార్లమెంట్ సమావేశాలలో భారత రాజ్యాంగంపై జరుగుతున్న చర్చ సందర్భంగా అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అనే పేరు ఫ్యాషన్ గా మారిందని, అంబేద్కర్ పేరు బదులు ఏదైనా దేవుని పేరు పలికితే మీకు పుణ్యం కలుగుతుందని, స్వర్గానికి వెళ్తారనె అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర



హెూం మంత్రి అమీషాను వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఆర్ఎస్ఎస్, మనువాద సిద్ధాంతాన్ని కడుపులో పెట్టుకొని ఎన్నికల సందర్భంలో అంబేద్కర్ సిద్ధాంతం గొప్పది, అంబేద్కర్ గొప్పవాడు అంటూ దళిత బహుజనల ఓట్ల కోసమే అని వారి అంతరాయం అర్థమైందని అన్నారు.అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా సమర్థించడం సిగ్గుచేటని, అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారానికి దూరం అవుతున్నారని లక్ష్యంతో ఓటు హక్కును కల్పించి, రిజర్వేషన్లు కల్పించినటువంటి గొప్ప నాయకుడని, అటువంటి నాయకుడిని ఉచ్చరించవద్దని, దేవుణ్ణి స్మరించాలని చెప్పకనే చెప్పిన అమిత్ షా.దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.లేనియెల ఆందోళన, పోరాటాలు పెద్దఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్, జన్ను రమేష్, ఐలయ్య, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ నాయకులు జన్ను రవి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి బాష్మియా, నాయకులు తాటికాయల మధు, చిలపాక ప్రవీణ్, కుక్కల నవీన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జునస్వామి దేవాలయ నిర్మాణానికి కృషి: రాజ్ కుమార్ రెడ్డి
## మేళతాళాలతో రాజ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం



**దామరగిద్ద: డిసెంబర్ 20 :** శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి తమవంతు సహాయ సహకారాలను అందిస్తామని హామీనిచ్చారు. గతంలో మండలానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండప్పకు లక్ష రూపాయల విరాళం, బాపనపల్లిలో నిర్మిస్తున్న శివాలయానికి శ్లాబ్ నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు తమ ఫౌండేషన్ తరపున సహాయాన్ని అందించామని తెలిపారు. అదేవిధంగా పేద విద్యార్థులకు లాప్ టాపులు, నోటు పుస్తకాలు, దివ్యాంగులకు సహాయ, సహకారాలు, క్రీడాకారులకు యూనిఫాములను అందజేసినట్లు పేర్కొన్నారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆయన తెలిపారు. శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి సహాయ, సహకారాలు అందిస్తామని ప్రకటించిన ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు గ్రామ పురవీధుల నుండి ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డికి డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు రాజు, లాలప్ప, కొష్టప్ప, నరేందర్, భోంషప్ప, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలి**
**పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు**



**సూర్యాపేట : డిసెంబర్ 20, :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కల్నర్ సంతోష్ బాబు చౌరస్తా దగ్గర నల్ల జెండాలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, అమిత్ షా తన ఒంటి నిండా మనువాద భావజాలాన్ని నింపుకో న్నారని ఆక్షేపించారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ. బీసీ, మైనార్టీల హక్కులు, బాధ్యతల రక్షణ కు, వారి ఎదుగుదలకు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, సర్వోన్నతమైనదన్నారు.దాన్ని జీర్ణించుకోలేని మనువాద పాలకులుకుల, మత ఆధిపత్యాన్ని విస్తరింపజేయాలని చూ స్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాష్ట్ర రాజ్యాంగాన్ని ఈ బిజెపి మనువాద ప్రభుత్వం దాని స్థానంలో మనస్మృతిని తీసుకురావాలనే ప్రయత్నంలోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారు.ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ జయంతిని అంతర్జాతీయ రోజుగా జరుపుతూ మేధావిగా కీర్తిస్తుంటే. మన దేశ పాలకులు మాత్రం అవమానిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలకు ప్రధానమంత్రి మోదీ, అమిత్ షా క్షమాపణ చెప్పాలని మరియు కేంద్ర క్యాబినెట్ నుండి తొలగించి, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు సంధ్య, మౌనిక,మమత, నవ్య,మహేష్,పవన్, వినయ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అమిషా ను తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలి
## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**మందుల రాంబాబు**



**నడిగూడెం : డిసెంబర్ 19 :**రాజ్యాంగం ద్వారా పదవులు పొంది రాజ్యాంగాన్ని కాల రాయాలనే ఆలోచనతోనే అంబేద్కర్ ను అవమాన పరిచేలా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా ను తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి తొలిగించి, కేసు నమోదు చేయాలని బహుజన నాయకుడు మందుల రాంబాబు ఒక ప్రకటన లో డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం బిజెపి ఉన్మాదంగా మారి యువతను తప్పుదారి పట్టించి, మతోన్మాదంతో యువతను రెచ్చగొడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ బీజేపీ కేంద్ర ప్రభుత్వం దళిత బిడ్డ అయిన అంబెద్కర్ పేరు తలచిన ఓర్వలేక పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని భారతదేశ గౌరవాన్ని అగౌరపరిచి మాట్లాడిన అమీషా పై దేశ ద్రోహి చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**చెన్నారావుపేట:20 డిసెంబర్ :** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,అక్కల్ చెడ గ్రామానికి చెందిన బోనగిరి హైమకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ శుక్రవారం పంపిణీ చేశారు.హైమ అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొంది చికిత్స ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేశారు.ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 20 వేల రూపాయలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్, మాజీ ఉపసర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, లావుద్య వెంకన్న, సారయ్య, వీరు, రాజేందర్, భద్రయ్య, శ్రీను, శివ, రాజు, బాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

శనివారం 21 డిసెంబర్ 2024



# కెవికేలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థుల స్వచ్ఛ భారత్ హరితహారం



**గరిడేపల్లి : డిసెంబర్ 20, :** గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వ ర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బి.ఎస్.సి వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు స్వచ్ఛ భారత్ మరియు హరితహారం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. డిసెంబర్ 20న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు సిబ్బందితో కలసి పర్యావరణ శుభ్రతకు సంబంధించిన చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. శుభ్రతపై అవగాహన పెంచేందుకు ప్లకార్డులు, పోస్టర్లు, బొమ్మల ప్రదర్శనలు చేశారు. కాల్చడం, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, మరియు మురికిని దూరం చేయడం వంటి చర్యలు చేపట్టారు. హరితహారంలో భాగంగా చెట్ల పెంపకం, పర్యావరణ సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. పాఠశాల పరిసరాల్లో కొత్త మొక్కలు నాటడం జరిగింది. విద్యార్థులు హరితహారం ద్వారా పర్యావరణానికి సహకరించే దిశగా తమ కృషిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరిగింది.యువ విద్యార్థుల్లో సామాజిక బాధ్యతాభావం పెంపొందించబడింది. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా మారడంతో పాటు పచ్చదనంతో నిండాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కమ్యూనిటీ మరియు విద్యార్థులపై మంచి ప్రభావం చూపడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు సూచికగా నిలిచింది.జి. అనిత, డి. అన్మిషా, సిహెచ్. వర్షిత రెడ్డి, ఈ. అశ్విని, ఎస్. దీక్షిత, జి. దివ్య, జి. లావణ్య, డి. నేహ తదితరులు పాల్గొన్నారు.

# బకాయి పడ్డ కరెంటు సర్వీసులను వసూలు చేస్తున్న విద్యుత్ అధికారులు



**కోదాడ : డిసెంబర్ 20, :** కోదాడ టౌన్ లోని బొడ్రాయి బజారు,గా ంధీనగర్ లో విద్యుత్ బకాయిలు ఉన్న విద్యుత్ వినియోగదారుల బకాయి పడ్డ సర్వీసులను విద్యుత్ అధికారుల టీం శుక్రవారం వసూలు చేయటం జరిగినది.విద్యుత్ చార్జీల బకాయిలు కట్టని వారి సర్వీసులు తొలగించడం జరిగినది. విద్యుత్ చార్జీల బకాయిలు 40 వేలు వసూలు చేయడం జరిగినది ఇంకా విద్యుత్ చార్జీల బకాయిలు ఉన్నవారు వెంటనే చెల్లించి విద్యుత్ అధికారులకు సహకరించాలని విన్న వించుచున్నారు.ఇందులో భాగంగా పాల్గొన్న వారు ఏఈ ఆపరేషన్ కోదాడ టౌన్ బానోతు నరసింహ నాయక్,లైన్ ఇన్స్పెక్టర్ గుండా సమ్మయ్య,రంగశెట్టి నాగేశ్వరావు,లైన్ మెన్ పత్తిపాటి గురువారెడ్డి,జూనియర్ లైన్ మెన్ పోకల గురవయ్య పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లు ప్రజా పక్షనా పోరాటం చేయాలి:పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు పురం సంతోష్ కుమార్



**పురం సంతోష్ కుమార్ ను సన్మానించిన జర్నలిస్టులు**

**నల్లగొండ జిల్లా : డిసెంబర్ 20** :పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ ను నార్కట్ పల్లి,చిట్యాల ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు నార్కెట్ పల్లి పట్టణ కేంద్రం లోని ఒక కార్యాలయం లో శాలువ తో ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా పురం సంతోష్ కుమార్ మాట్లాడుతూ...చిన్న, పెద్ద పత్రిక లు, ఛానల్స్ అనే బేధం లేకుండా అందరూ కలిసి జర్నలిస్ట్ ల సమస్య లపై పోరాటం చేసి సమస్య లను పరిష్కరించు కోవాలని, ప్రజల పక్షాన జర్నలిస్ట్ లు ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో కొల్లోజు శ్రీకాంత్ చారి, చిర్రబోయిన మల్లేష్ యాదవ్, బండారు చంద్రశేఖర్అంజి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర న్యాయశాఖ మాత్యులు అమీత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రసిటీ కేసు నమోదు చేయాలి

**చింతల మానేపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన అంబేద్కర్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో**




**చింతల మానేపల్లి :డిసెంబర్ 20 :** కొమురంభీం, ఆసిఫాబాద్ జిల్లా,సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహన్నికి పాలభిషేకం చేసి అనంతరం కేంద్ర హొమ్ శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. 18.డిసెంబర్ .2024 బుధవారం రోజున పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ గారి పేరును పదే పదే పలుకుతూ ,అంబేద్కర్ పేరును పలకడం కన్నా హిందూ దేవుళ్ళను స్మరిస్తే 7 జన్మల స్వర్గం దొరుకుతుందని అవహేళనగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమాన పరచడం దుర్మార్గం ,ఒక కేంద్ర మంత్రిస్థానం లో వుండి ఇలా దేవుళ్ళ పేరుతో ప్రజలను రెచ్చ గొట్టే విధంగా మాట్లాడుతూ ఈ దేశ మూల నివాసులమైన ఎస్సీ,ఎస్టీ,ఓబిసి లను కించపరచడమే . ఇలాంటి వాఖ్యాలు పలుకుతూ మా మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడుతూ మా దళిత బహుజనుల ఆరాధ్య దైవం బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ ను కేంద్రమంత్రి అమిత్ షా అవమానపరిచినందుకు ఈ దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపనలు చెప్పాలనీ,అంతేకాదు ఆయన పై ఎస్సీ ఎస్టీ అట్రసిటీ కేసు నమోదు చేయాలనీ,తానే స్వచ్ఛందంగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ, సమాత సైనిక్ దళ్,బహుజనసంక్షేమ సంఘము,అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్,మాత రామాబాయి మహిళా సంఘము,అంబేద్కర్ అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ కార్యాలయం, ఆదిలాబాద్ లో పార్లమెంటు కమిటీ, తెలుగు యువత కమిటీ సమావేశం



**ఉమ్మడి ఆదిలాబాద్ :డిసెంబర్ 20 :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో పార్లమెంట్ కమిటీ, తెలుగు యువత కమిటీ ప్రత్యేక సమావేశం ఆదిలాబాద్ తెలుగు దేశం పార్టీ పార్లమెంటు కన్వీనర్ గుళ్ళపల్లి ఆనంద్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావే ానికి ముఖ్య అతిథులుగా జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సిములు మరియు రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు డాక్టర్ పొగాకు జయరాం చందర్ హాజరైనారు. బక్కని నరసింహులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా చేపట్టి కార్యకర్తలు అందరిని కూడా సభ్యులుగా చేర్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. జయ రామ్ చందర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనవర్గాల పార్టీ యువతకు ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయాలనీ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ బలపేతం కోసం యువత కృషి చేయాలని అన్నారు. గుల్లపల్లి ఆనంద్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం అందరు కలిసికట్టుగా కృషి చేయాలని అలాగే పార్టి బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య సెల్ దుర్గా రావు ,ఆదిలాబాద్ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ అల్లూరి రాజారెడ్డి మాజీ తెలుగు యువత అధ్యక్షులు గాలిపల్లి నాగన్న. పార్లమెంట్ మాజి ప్రధాన కార్యదర్శి పేరుగు ఆత్మరామ్, గంగా రెడ్డి సుభాష్, గంగమ్మ, కదరపు దేవిదాస్, రూపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన ముంజం ఆత్మారాం కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేసిన మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి




**కేశవ్ పట్నం డిసెంబర్ 20,** - కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని భూపాల పట్నం గ్రామంలోని కేశపట్నం కాల నీకి చెందిన ముంజం ఆత్మారాం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ సిర్పూర్(టి) ని యోజకవర్గ ఇన్చార్జి రావి శ్రీనివాస్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి 50 కేజీల బియ్యం బస్తాతో పాటు నిత్యవసర సరుకుల కొర కు 500 నగదు ఆర్థిక సాయం చేశారు.అనం తరం,మాజీ జెడ్పిటిసి రామ్ నాయక్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సమీర్ గోమాసే తిరుపతి, అనిల్ సోషల్ మీడియా ఇంచార్జ్ సంతపురి మహేందర్ బాబురావు, బెండరే తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి మాట్లాడుతూ కుటుంబంలో యజమానిగా ఉన్న ముంజం ఆత్మారాం మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు నెల కొన్న సందర్భంలో కు టుంబ యజమానిని కోల్పోయి ఆర్థిక ఇబ్బం దుల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు మేము అండగా ఉన్నామంటూ కాంగ్రెస్ పార్టీ సిర్పూర్(టి) ఇన్చార్జ్ రావి శ్రీనివాస్ ఆదేశాల మేరకు వారికి ఆర్థిక సాయం అందించామని మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు

# అయ్యప్ప జాతర కరపత్రం ఆవిష్కరణ



**కోరుట్ల , డిసెంబర్20:** కోరుట్ల పట్టణంలో వెలసిన అయ్యప్ప ఆలయంలో నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 27వ తేదీ శుక్రవారం రోజున అయ్యప్ప జాతర కరపత్రం ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ ఆవిష్కరించారు.ఇట్టి జాతరలో ఉదయం అయ్యప్ప మూల విరాట్టుకు మహా అభిషేకాలు, గణపతి హెూమం అనంతరం దివ్య పదునెట్టాంబడి పూజ,రథోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ జాతర సందర్భంగా నిర్వహించే మహా అన్న ప్రసాద వితరణలో భక్తులు,స్వాములు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్న ప్రసాద వితరణలో సేవా సంస్థల సభ్యులు,యువజన సంఘ సభ్యులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రచార,సహాయ కార్యదర్శులు చలిగంటి వినోద్ కుమార్,కాసు క్రాంతి,ఉపాధ్యక్షులు నిమిషకవి నాగరాజు, గౌరవ సలహాదారులు,గడ్డం మధు,మర్రి పెల్లి రవి గౌడ్,గాజెంగి లక్ష్మీపతి, అల్వాల శ్రీనివాస్,నేతి శ్రీకాంత్,వాన్కార్ రాజు,కల్లూరి సాయి,దీక్షా స్వాములు పాల్గొన్నారు.

# 21న హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్ :** ఎల్బీ స్టేడియంలో శనివారం సాయంత్రం ప్రభుత్వం నిర్వహి ంచనున్న క్రిస్మస్ వేడుకలకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకా నున్నారు. ఈ నేపథ్యంలో స్టేడియం పరిసరాలలో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. దీంతో స్టేడియం పరిసరాలలోని ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ రద్దీ ఉంటుందన్నారు.ట్రాఫిక్ మళ్లింపుఏఆర్ పెట్రోల్ పంప్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వాహనాలకు అనుమతులుండవు. పంప్ వద్ద నుంచి నాంపల్లి రైల్వేస్టేషన్ లేదా రవీంద్రభారతి వైపు మళ్లిస్తారు.

బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ పెట్రోల్ పంపు వైపు వాహనాలకు అనుమతి లేదు. బీజేఆర్ విగ్రహం నుంచి ఎస్‌బీఐ, గన్‌ఫౌండ్రీ వైపు ఈ వాహనాలను మళ్లిస్తారు. సుజాత స్కూల్ లేన్ నుంచి ఖాన్ లతీఫ్ ఖాన్ బిల్డింగ్ వైపు వాహనాలకు అనుమతి లేదు. ఈ వాహనాలను సుజాత స్కూల్ జంక్షన్ నుంచి నాంపల్లి వైపు మళ్లిస్తారు.

# పెద్దపూర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన సురభి నవీన్ కుమార్

**కోరుట్ల , డిసెంబర్20:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకులం అంటే ఇంటికి పారిపోయే పరిస్థితి నెలకొంది..

ప్రస్తుతం మన కోరుట్ల నియోజకవర్గంలోని పెద్దపూర్ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రులే తాళంవేసి పిల్లలందరినీ ఇంటికి తీసుకెళ్లిన వైనం చాలా ఘోరమైన పరిస్థితి.గత 60 ఏళ్లుగా అక్కడే పొలాల మధ్య ఉన్న గురుకుల పాఠశాల ఈ ఏడాది కాలంలో ఇద్దరి ప్రాణాలను బలి తీసుకొని ఇంకెందరో అనారోగ్యానికి కారణమైంది.ఇంత జరుగుతున్నప్పటికీ పిల్లల చదువుగురించి,అక్కడ సౌకర్యాలగురించి,ఉండే వసతులగురించి పట్టించుకునే నాధుడే లేడు.ఇప్పటికి ఒక్క రివ్యూ మీటింగ్ లేదు ఇంకా గట్టిగా చెబితే విద్యాశాఖ మంత్రి కూడా లేని దౌర్భాగ్య పరిస్థితిలో తెలంగాణ రాష్ట్రం ఉంది.గత టిఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాలు అంటూ కిరాయి బంగ్లాలు తీసుకొని



పిల్లల భవిష్యత్తుపై ఆధారంలేని ఆలోచనచేసి అభివృద్ధి చేశామని చెప్పుకున్నారు ఇప్పటి ప్రభుత్వం ఉన్న పిల్లలను కాపాడుకునే పరిస్థితి లేదు.. రెండు ప్రభుత్వాలు తెలంగాణ విద్యా విధానాన్ని భ్రష్టు పట్టించాయి.. గురుకుల పాఠశాలలో హాస్టల్లో ఉండాల్సిన పిల్లలు ఈరోజు హాస్పిటల్ లో అడ్మిట్ అయి ఉంటే ప్రభుత్వానికి కనీసం చీమకుట్టిన లేని దయనీయ పరిస్థితిలో మన రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నాం..

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని పూటకోసారి ఢిల్లీ వెళ్లడం మానుకొని గురుకుల పాఠశాల బాట పట్టాలని పిల్లల



భవిష్యత్తుపై ఆలోచన చేయాలని హెచ్చరిస్తున్నాం అన్నారు, వారితోపాటు బీజేపీ కోరుట్ల నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్,మేట్ పల్లి మండలం బీజేపీ అధ్యక్షులు రాజ్ పాల్ రెడ్డి, మేట్ పల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు బోడ్ల రమేష్,జగిత్యాల జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు,కోరుట్ల నియోజకవర్గానికి చెందిన వివిధ మోర్చాల పధాధికారులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పాల్వంచ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అంగరంగ వైభవంగా సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలు

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20 :** పాల్వంచ స్పోర్ట్స్ కాంప్లెక్స్,శ్రీనివాస కాలనీ నందు అంగరంగ వైభవంగా ప్రారంభమైన 5 వ రోజు సీఎం కప్/2024 అథ్లెటిక్ పోటీలు జిల్లా లోని వివిధ ప్రాంతాలనుండి 1500 పిల్లలు,వివిధ అథ్లెటిక్ విభాగాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.విశిష్ట అతిథులుగా డి వై ఎస్ ఓ పరంధామరెడ్డి, నాగసీతరములు, సాబీర్ పాషా,ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి ,సింగరేణి జీఎం జి.శ్రీని వాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివా సరావు మాట్లాడుతూ ఇది ఒక పండగ వాతావరణం లాగా ఉందని అన్నారు ఇలాంటి పోటీలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ంతచక్కటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు మునిసిపల్ కమిషనర్ సుజాత మాట్లాడుతూ పాల్వం చలో ఇలాంటి ఆటలపోటీలు నిర్వహించడం అభినం దనీయ మని,మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. టిపిసిసి సభ్యులునాగసీతరములు మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు మరియు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పిల్లలకు పోటీతత్వం చిన్నపాటినుండే అలవాటుఅయుతుంది అని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కెసాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ యొక్క క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని అదేవిధంగా




75 లక్షతో సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు,ఈ ప్రాంగణాన్ని సద్విని యోగం చేసుకొని పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరుకుంటూ మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని మనసారా కోరుకుంటున్నాను డి వై ఎస్ ఓ పరంధామరెడ్డి మాటా డుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిల్లల మంచి భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్నారు ,క్రీడలో ప్రతిభ కనబరిచి ఆదర ంగా నిలుస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఇంత చక్కటి అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి,జిల్లా అధికారులు కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ యొక్క క్రీడ ప్రాంగణంలో ఇప్పటినుండి అథ్లెటిక్స్ కోసం ప్రత్యేక కోచ్ నాగేంద్ర ని నియమించి శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు,పోలీస్ మరియు ఆర్మీ సెలక్షన్స్ కోసం శిక్షణ కోసం కూడా ఈ శిక్షణ ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్,అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్,ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, కోశాధికారి పి.కాశీ హుస్సేన్, బి ఎన్ రమేష్, ఆదినారాయణ సింగరేణి ఉమెన్స్ కాలేజీ పీడీ సావిత్రి,మునిసిపల్ ఇంజనీర్ ఫరీద్, జిల్లా కోచ్ నాగేంద్ర,స్థానిక నాయకులు,ప్రశాంత్,కుంపటి శివ, వీసంశెట్టి పూర్ణచంద్రావు పిడి లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

## క్లాప్ కొట్టి ప్రారంభించిన శికారి గోపికృష్ణ..అట్టహాసంగా

# భారత్ లఘు చిత్రం ప్రారంభం

**కోరుట్ల , డిసెంబర్20:** పట్టణంలోని కల్లూరు రోడ్ లో నూతన లఘు చిత్రం రాజ్ ఫోక్ మ్యూజిక్ ఛానెల్ క్రియేషన్ లో రాజ్ చరణ్ సినీ దర్శకత్వంలో అట్టహాసంగా జరిగింది, .భారత్ అనే లఘు చిత్రం ప్రారంబానికి ముఖ్య అతిథులుగా పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ హాజరై క్లాప్ కొట్టి ప్రారంభించారు.అనంతరం బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ కొబ్బరికాయ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు.కెమెరా ప్రారంభకులు గుంటుక జ్ఞానేశ్వర్.చిత్ర ప్రారంభోత్సవ శుభ సందర్బంగా సీనియర్ దర్శకులు ముత్యాల నరేష్ మాట్లాడుతూ భారత్ సినిమా రాజకీయ నేపథ్యం మరియు రాయలసీమ బ్యాక్ గ్రౌండ్, విలువలతో కూడుకున్న మంచి సందేశాత్మక చిత్రమని అన్నారు.ఇట్టి సినిమా ప్రారంబోత్సవ వేడుకలో సినీ నటి నటులు,సాంకేతిక నిపుణులు మరియు చిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి ఘన నివాళు లర్పించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , డిసెంబర్20:** కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన వైద్యుడు రమేష్ఈరోజు గుండెపోటుతో మృతి చెందాగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పైడిమడుగు గ్రామంలోని మృతుడి స్వగృహంలో మృతదే హానికి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన అంతిమయాత్రలో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెనుమాండ్ల సత్యనారాయణ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ





**, కోరుట్ల , డిసెంబర్20:**కోరుట్లలో యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరణ కోరుట్ల ఎమ్మార్వో ఇట్యాల కిషన్ చేతులు మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా కోరుట్ల నర్సింగ్ హోమ్. స్త్రీ వైద్య నిపుణుల అసోసియేషన్, కోరుట్ల మెటుపల్లి అధ్యక్షురాలి డాక్టర్ స్వీతి అనూప్ గారి చేతులు మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. కోరుట్ల ఎమ్మార్వో ఇట్యాల కిషన్, స్త్రీ వైద్య నిపుణుల అసోసియేషన్, కోరుట్ల మెటుపల్లి అధ్యక్షురాలు డా. స్వీతి అనూప్.

క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణ, అభివృద్ధి, మరియు వారి సామాజిక స్థాయి పెంపునకు అవసరమైన అంశాలపై చర్చ జరిగింది, "మైనార్టీ హక్కులపై అవగాహన పెంచే కార్యక్రమాలు సమాజంలో శ్రేయస్సుకు దోహదపడతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ, "ముస్లింలు తమ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలి. సామాజిక సమతా సాధనకు ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యమైనవి" అని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అనూప్ రావు. నబి తహసిల్దార్. ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సర్వేనెంబర్ 53/3 గతంలో డివిజనల్ సర్వేయర్ రికార్డ్ ప్రకారంగా సర్వే చేసినారు

**అట్టి భూములను పరిశీలించాలని తాసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది**

**గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొన్నారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20** :చర్ల మండలం శుక్రవారం నాడు తాసిల్దార్ కి జి ఎస్ పి ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వ డం జరిగింది, అనంతరం గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల జీలో సర్వే నెంబరు 53/3 గతంలో పనిచేసిన ఐ టి డి ఏ పిఓ రాజీవ్ గాంధీ హనుమంతు ఐఏఎస్ సుమారు మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని డివిజనల్ సర్వేర్ తో సర్వే జరిపించినారు ఆ యొక్క భూమిలో కొంతమంది గిరిజేతరులు కొనుగోలు చేసినామని మరి కొంతమంది పట్టా ఉన్నదని చెబుతున్నందున తాసిల్దారు రికార్డు ప్రకారంగా పరిశీలించాలని విన్నవించినారు ఏజెన్సీలో గిరిజనేతరుల మధ్య భూమి క్రయ విక్రయాలు చట్ట విరుద్ధం అయినప్పటికీ ఆ భూమిని కొంతమంది కొనుగోలు చేశామని చెప్పున్నారు వాస్తవ ఏజెన్సీ రికార్డ్ ప్రకారంగా ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో కొనసాగుతున్నది ఈ కార్యక్రమంలో మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు ముత్యాలరావు జానకిరామ్ విద్యార్థి జెఏసి రాష్ట్ర నాయకులు ఇర్పా ప్రకాష్ దొర శరం రవీంద్ర. తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ప్రారంభించిన మొబైల్ స్టోర్ ను సందర్శించిన సురభి నవీన్



**కోరుట్ల , డిసెంబర్20:**కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్డు,పోలీస్ స్టేషన్ సర్కిల్లో నూతనంగా ప్రారంభించిన శ్రీ నవదుర్గ గిఫ్ట్ ఆర్టికల్స్ %ం% మొబైల్ స్టోర్ ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయ కులు సురభి నవీన్ కుమార్ వారితోపాటు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్,బీజేవైఎంరాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని మహేష్, బీజేపీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్ట పెల్లి సాగర్,వివిధ మోర్చాల పదాధికారులు,బీజేపీ,బీజేవైఎంనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలని

**కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీలో తీర్మానం చేయించాలి.యస్ సి సి డబ్ల్యు యు ఐఎఫ్ టియు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20** :కొత్తగూడెం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీలో తీర్మానం చేయించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది.ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ డిమాండ్స్ డే నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడెంలో వివిధ డిపార్ట్మెంట్లలో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అనంతరం రీజియన్ అధ్యక్షులు మోతుకూరి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన ప్రచార కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు రాష్ట్ర నాయకులు యన్.సంజీవ్ లు మాట్లాడుతూ గతంలో 18 రోజులు సమ్మె చేసిన కాంట్రాక్ట్ కార్మికులకు మేము అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామని వారి వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇంతవరకు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై ఊసే ఎత్తడం లేదని వారన్నారు. సింగరేణి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలంతా జరుగుతున్న అసెంబ్లీలో తీర్మానం చేయించాలని హైపవర్ వేతనాలను అమలు చేయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేలకు మంది పైగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెరగకపోవడంతో అర్ధాలతో అలమటిస్తున్నారని వారన్నారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాన పనికి సమాన వేతనాన్ని కూడా అమలు చేసే పరిస్థితులు ఈ యాజమాన్యం పాలకులు లేరని వారు అన్నారు. సింగరేణిలో పర్మినెంట్ వారి సంఖ్య తగ్గి కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వీరికి శ్రమకు తగ్గ వేతనం ఇచ్చే పరిస్థితిలో సింగరేణి యాజమాన్యం పాలకులు లేరని వారు తెలియజేశారు సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ కూడా ఉన్నదన్న సంగతి గుర్తించాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల ఓట్లతో గెలిచిన సింగరేణి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి చేసి అసెంబ్లీలో తీర్మానం చేయించాలని హైపవర్ వేతనాలు ఇప్పి ంచాలని వారి డిమాండ్స్ డే సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మణెమ్మ,నాగమ్మ,ఆదిలక్ష్మి, సరో జ, రాధ, శంకర్, సురేష్, రాజు,రామకృష్ణ,కృష్ణ రాజు రమణ తదితరులు పాల్గొన్నారు.

# కొన ఊపిరితో ఉన్న తల్లి బిడ్డలకు ఊపిరి పోసిన భద్రాచలం వైద్యులు మరియు వైద్య సిబ్బంది



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20** :ప్రసవ వేదనలో భద్రాచలం ఆసుపత్రికి ప్రసవం కోసం వచ్చి మూర్చకి లోనై, అపస్మారక స్థితిలో కొన ఊపిరితో బిడ్డకు జన్మనిచ్చి సుమారు వారం పాటు వెంటిలేటర్ పై ఉన్న తల్లికి, అపస్మారక స్థితిలో పుట్టిన బిడ్డకి ఊపిరి అందించిన భద్రాచలం వైద్యులు మరియు వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అభినందనలు తెలిపారు. తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం వైద్య సిబ్బంది చూపించిన శ్రద్ధ పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే చర్ల మండలం రాళ్లపురం గ్రామానికి చెందిన 39 ఏళ్ల కుంజం ముయ్యమ్మ, ఈనెల 11 వ తారీఖున ప్రసవం కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఆమెకి తరచూ తొమ్మిది మార్లు మూర్చ రాగా, అధిక రక్తపోటుతో అపస్మారక స్థితికి చేరుకుంది. ఈ పరిస్థితుల్లో మందులకు కూడా మూర్చ తగ్గకపోవడంతో తల్లిని సంరక్షించటంలో భాగంగా వైద్యులు ఆపరేషన్ చేసి బిడ్డను డెలివరీ చేశారు. పుట్టిన బిడ్డ కూడా విగత జీవిగా పుట్టగా, భద్రాచలం వైద్యులు శ్రమించి ఆ బిడ్డకు ప్రాణం పోశారు. అపస్మారక స్థితిలో ఉన్న తల్లిని సైతం వెంటిలేటర్ పై ఉంచి వారం పాటు చికిత్స అందించారు. ఈనెల 19వ తారీఖున ఐసీయూ నుండి తల్లి బిడ్డలను క్షేమంగా డిస్చార్జ్ చేశారు. ఈ క్రమంలో ఎంతో శ్రమించి తల్లిని బిడ్డని కాపాడి ఊపిరి పోసిన ప్రసూతి వైద్యులైన డాక్టర్ ప్రమీల, డాక్టర్ సాత్విక మరియు మత్తువైద్యులైన డాక్టర్ నిఖిత మరియు పిల్లల వైద్యులైన డాక్టర్ మౌనిక, డాక్టర్ విజయ రావులను మరియు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామకృష్ణ లను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మరియు డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు అభిన ందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఏజెన్సీ ప్రాంతంలో మరింత మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యులను సూచించారు.ఆసుపత్రిలో రోగుల చికిత్స దృష్ట్యా ఏటు వంటి అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే సమీక్షించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను ప్రతిభ చాటాలి

**రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల**

**విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసిస్తూనే, క్రీడల్లోనూ ప్రతిభ చాటి, జాతీయస్థాయి గుర్తింపు పొందాలి**

**రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20:** పాల్వంచ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో భాగంగా శుక్రవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి శ్రీనివాస కాలనీలోని క్రీడా మైదానంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. కె టి పి ఎస్ విద్యుత్ కళాభారతి లో ఫుట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ క్రీడల వలన శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలపాలని కొత్వాల అన్నారు. అథ్లెటిక్స్ లో నేషనల్ లెవెల్ లో రెండవ స్థానం పొందిన శ్రీతేజ ను అభినందించిన కొత్వాల, క్రీడాసంఘాలు, అధికారులుఇటీవల భువనేశ్వర్ లో జరిగిన నేషనల్ అథ్లెటిక్స్ లో రెండవ స్థానం పొందిన, జిల్లాకు చెందిన టి శ్రీతేజ ను కొత్వాల తోపాటు పలువురు అభినందించారు టి శ్రీతేజ కు పథకం ఇచ్చి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో డి వై ఎస్ ఓ పరంధామరెడ్డి, సింగరేణి జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్) జి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కె సుజాత, ఫరీద్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డి ఆర్ జి యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, వైద్యుల్ కె మహీధర్, కార్యదర్శి ఆర్ రాజేంద్రప్రసాద్, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీదేవి, గిరిజన నాయకులు ఆరెం ప్రశాంత్, కోచ్ నాగేందర్, ఫుట్ బాల్ కోచ్ ప్రేమ్ కుమార్, కచ్చా నరేష్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరు వాడ మతసామరస్యం వెల్లివిరియాలి

### సమాజహితం కోసం కలిసి ముందుకెళదాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20** :కొత్తగూడెం ప్రజాస్వామ్య భారత దేశంలో కులమతాలకతీతంగా అన్ని పండుగలను కలిసికట్టుగా జరుపుకొని ఐక్యతను చాటాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పాస్టర్ల సంఘాల సహకారంతో బైబిల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం ప్రధాన రహదారిలో 'వాకింగ్ క్రిస్మస్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ ప్రారంభ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ అనాదిగా కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజలను కొందరు స్వార్ధ రాజకీయాలకోసం కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని, ఇలాంటివారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావం, ఆధ్యాత్మికతను అలవర్చుకుంటే సమాజం శాంతియుతంగా ముందుకు సాగుతుందని, తద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రతిఒక్కరు సమాజహితం కోసం పాటుపడాలని సూచించారు. వచ్చే క్రిస్మస్ పండుగను క్రైస్తవ కుటుంబాలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చర్చిలవద్ద కలవాల్సిన సదుపాయాలను అధికారులు కల్పిస్తారని తెలిపారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న



**ఆటో డ్రైవర్స్ ని అక్రమంగా అరెస్ట్ చేసి కొత్తగూడెం వన్ టౌన్ టూ టౌన్ కి తరలించారు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 20.**కొత్తగూడెం ఆటో డ్రైవర్స్ ని అక్రమంగా అరెస్టు చేసి కొత్తగూడెం వన్ టౌన్ టూ టౌన్ తరలించారు ఆటో డ్రైవర్లను ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లనివ్వనందున ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 ఇస్తా అన్నహామీని తక్షణమే అమలు చేయాలని చలో అసెంబ్లీకి వెళుతున్న ఆటో డ్రైవర్లని నిర్బంధించడం ప్రభుత్వ మొండి వైఖరి ఉపసంహరించుకొని ఎన్నికల్లో మేనిఫెస్టో పెట్టిన ఆమెని తక్షణమే అమలు చేయాలని శాంతియుతంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీస్ లతో అరెస్టు చేయించడం ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి ఆదేవిధంగా మీరు ఇస్తున్న హామీని అమలు చేయాలని కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లకి నెలకి 10000 ఇవ్వాలని ఆటో ఇన్సూరెన్స్ ప్రమేయం ప్రభుత్వమే చెల్లించాలని అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మల్లి కృష్ణ చిట్టూరి అబ్బులు జనార్దన్ గోపి వెంకన్న ఆదోవి.

# విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉండింటే.. అశ్విన్ రిటైర్మెంట్ తీసుకునేవాడు కాదన్న మాజీ క్రికెటర్




భారత వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఆస్ట్రేలియా గడ్డపై ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో.. అశ్విన్‌కి రెండో మ్యాచ్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం లభించినా మూడో టెస్టులో వేటు పడింది. దాంతో మూడో టెస్టు ముగిసిన నిమిషాల వ్యవధిలోనే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించేశాడు. సిరీస్‌లో ఇంకా రెండు టెస్టులుభారత్, ఆస్ట్రేలియా మధ్య డిసెంబరు 26 నుంచి మెల్‌బోర్న్ వేదికగా నాలుగో టెస్టు మ్యాచ్ ప్రారంభంకానుంది. ఆ తర్వాత ఆ తర్వాత జనవరి 3 నుంచి సిడ్నీలో ఐదో టెస్టు జరగనుంది. అయితే.. కీలకమైన ఈ రెండు టెస్టుల ముంగిట అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అశ్విన్ అనూహ్య రిటైర్మెంట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సిరీస్ ముగిసే వరకు ఎందుకు ఎదురు చూడలేదని కొందరు మాజీ ఆటగాళ్లు అతడ్ని ప్రశ్నిస్తున్నారు. రిటైర్మెంట్ తర్వాత అశ్విన్ వెంటనే జట్టును వీడి భారత్‌కు తిరిగొచ్చాడు. ఈ విషయంపై పాక్ మాజీ బ్యాట్స్ మన్ బాసిత్ అలీ మాట్లాడుతూ.. ఒకవేళ విరాట్ కోహ్లీ భారత్‌కు ఇప్పుడు కెప్టెన్‌గా ఉండి ఉంటే అశ్విన్‌ను ఇలా సిరీస్ మధ్యలో రిటైర్మెంట్ తీసుకోకుండా జాగ్రత్తపడేవాడని చెప్పుకొచ్చాడు. కోహ్లీ కెప్టెన్‌గా ఉండింటే?“విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉండి ఉంటే అశ్విన్‌ను ఇలా సిరీస్ మధ్యలో రిటైర్మెంట్‌కు అస్సలు అనుమతించేవాడు కాదు. సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌ల తర్వాత రిటైర్మెంట్ ఇవ్వమని కోరేవాడు. ఎందుకంటే.. సిడ్నీ టెస్టులో అశ్విన్ అవసరం జట్టుకి ఉండొచ్చు” అని బాసిత్ అలీ అభిప్రాయపడ్డాడు. “టీమ్ఇండియా మాజీ కోచ్‌లు రాహుల్ ద్రావిడ్ లేదా రవిశాస్త్రిలో ఒక్కరు టీమ్ కోచింగ్ స్టాఫ్‌లో ఉన్నా అశ్విన్ రిటైర్మెంట్‌కి అనుమతించేవారు కాదు. కానీ.. ఆ పని ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌లు చేయలేకపోయారు. సిడ్నీ టెస్టులో నీ అవసరం ఉందని అశ్విన్‌ను ఒప్పించలేకపోయారు” అని బాసిత్ అలీ చెప్పుకొ చ్చాడు. భారత్ తరపున అనిల్ కుంబ్లే 619తో టాప్‌లో ఉండగా.. ఆ తర్వాత స్థానంలో అశ్విన్ 537 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు

# అవమానం వల్లే వీడ్కోలు భారత దిగ్గజ స్పిన్నర్ అశ్విన్



**చెన్నై:** భారత దిగ్గజ స్పిన్నర్ అశ్విన్ అనూహ్య రిటైర్మెంట్‌పై వివాదం నెలకొన్నది. గబ్బా టెస్టు ముగిసిన వెంటనే తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్ క్లబ్ క్రికెట్‌లో కొనసాగుతానని ప్రకటించాడు. అయితే అవమానాల వలే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాల్సి వచ్చిందని అతని తండ్రి రవిచంద్రన్ పేర్కొన్నాడు. మీడియాతో మాట్లాడుతూ ‘అశ్విన్..వీడ్కోలు పలుకుతున్న విషయం నాకు ఆఖరి నిమిషంలో తెలిసింది అతని రిటైర్మెంట్ వెనుక చాలా కారణాలు ఉండే ఉంటాయి. అవమానాలు వల్లే అతను ఈ నిర్ణయానికి వచ్చి ఉండచ్చు. ఎవరైనా ఎన్ని రోజులు అవమానాలు ఎదుర్కొంటారు’ అని అన్నాడు. ఇది ఆ నోటా..ఈ నోటా అన్నట్లు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారడంతో అశ్విన్ దిద్దుబాటు చర్యలకు దిగాడు. ‘నా తండ్రికి మీడియాతో ఎలా మాట్లాడాలో తెలియదు. అతని మాటాలను మీరు సీరియస్‌గా తీసుకోకండి. తండ్రుల మాటాలను మీడియా పరిగణనలోకి తీసుకుంటుందని అసలు ఊహించలేదు. జరిగిన తప్పిదాన్ని మన్నించి అతన్ని ఒంటరిగా వదిలేయండి’ అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చాడు. ఇదిలా ఉంటే గబ్బా టెస్టు ముగిసిన తర్వాత స్వదేశానికి బయల్దేరిన అశ్విన్..గురువారం ఉదయం చెన్నైకి చేరుకున్నాడు. ఇంటి దగ్గర భారీ సంఖ్యలో అభిమానులు అశ్విన్‌కు స్వాగతం పలికారు.

# హైబ్రిడ్ మోడల్‌లోనే.. ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఎట్టకేలకు సందిగ్ధత వీడింది.



**దుబాయ్:** ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఎట్టకేలకు సందిగ్ధత వీడింది. గత కొన్ని రోజులుగా సాగుతున్న చర్చలకు ఫుల్‌స్టాప్ పడింది. భద్రతా కారణాల రీత్యా తాము పాకిస్థాన్‌లో పర్యటించలేమన్న భారత్ ప్రతిపాదనకు మొగ్గుచూపిన ఐసీసీ..తటస్థ వేదికపై మ్యాచ్‌లు నిర్వహించేందుకు హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెప్పింది. చివరి వరకు హైబ్రిడ్ విధానానికి ససేమిరా అన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) దిగొచ్చి ఐసీసీ ప్రతిపాదనకు అంగీకరించాల్సి వచ్చింది. దీంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్య హోదాలో పాక్‌తో పాటు యూఏఈలో భారత్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ మేరకు ఐసీసీ, పీసీబీ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సఫలీకృతమయ్యాయి. అయితే ఓవైపు హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెప్పిన పీసీబీ..2024 నుంచి 2027 వరకు జరిగే టోర్నీల్లో తాము కూడా భారత్‌లో పర్యటించమంటూ స్పష్టం చేయడంతో తటస్థ వేదికలపై నిర్వహణకు బీసీసీఐ ఒప్పుకుంది. దీంతో వచ్చే ఏడాది భారత్‌లో జరిగే మహిళల వన్డే ప్రపంచకప్‌తో పాటు 2026లో జరిగే టీ20 వరల్డ్‌కప్ కోసం పాక్ జట్టు భారత్‌లో కాకుండా వేరే దేశంలో మ్యాచ్‌లు ఆడుతుంది. 2028లో పాకిస్థాన్‌లో జరిగే మహిళల టీ20 ప్రపంచకప్ వరకు ఈ ఒప్పందాన్ని కొనసాగించనున్నారు. బార్క్‌లే స్థానంలో కొత్తగా చైర్మన్ బాధ్యతలు అందుకున్న జై షా నేతృత్వంలో చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణకు ఎలాంటి ఆటంకం లేకుండా ఒప్పందం జరుగడం విశేషం. టోర్నీకి సంబంధించిన పూర్తి షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామని ఐసీసీ పేర్కొంది.

# ఎంసీజీలో నీతో కలిసి బ్యాటింగ్‌కు వస్తా: విరాట్ కోహ్లి ఎమోషనల్ పోస్టుకు అశ్విన్ రిప్లై




రవిచంద్రన్ అశ్విన్ తన 14 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ కు సడెన్ గా గుడ్ బై చెప్పేసి ఆస్ట్రేలియా నుంచి ఇండియాకు వచ్చేసిన విషయం తెలుసు కదా. అతని రిటైర్మెంట్ ప్రకటించిన రోజే విరాట్ కోహ్లి ఓ ట్వీట్ చేశాడు. అతని రిటైర్మెంట్ తనను భావోద్వేగానికి గురి చేసిందని, 14 ఏళ్లపాటు అతనితో కలిసి ఆడిన జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని కోహ్లి ట్వీట్ చేశాడు. దీనికి తాజాగా శుక్రవారం (డిసెంబర్ 20) అశ్విన్ రిప్లై ఇచ్చాడు. నీతో బ్యాటింగ్‌కు వస్తా..అశ్విన్ బౌలింగ్ ను ఫీల్డ్ లో ఎదుర్కోవడం ఎంత కష్టమో.. అతని మాటలను ఎదుర్కోవడం కూడా అంతే కష్టం. ఎలాంటి వాళ్లకైనా అప్పటికప్పుడు సమాధానం ఇవ్వడం అతనికి అలవాటు. తాజాగా కోహ్లి చేసిన ఎమోషనల్ పోస్టు కూడా అతడు ఇచ్చిన రిప్లై అలాంటిదే.
“నీతో కలిసి నేను 14 ఏళ్లు ఆడాను. నువ్వు రిటైరవుతున్నాని చెప్పగానే అది నన్ను కాస్త భావోద్వేగానికి గురి చేసింది. ఇద్దరం కలిసి ఆడిన రోజులు గుర్తుకు వచ్చాయి. నీతో కలిసి చేసిన ప్రయాణాన్ని నేను బాగా ఆస్వాదించాను. నీ ప్రతిభ, మ్యాచ్ విన్నింగ్ సామర్థ్యం అసామాన్యమైంది. ఇండియన్ క్రికెట్ లెజెండ్ గానే నిన్ను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారు” అని కోహ్లి ట్వీట్ చేశాడు. దీనికి శుక్రవారం (డిసెంబర్ 20) అశ్విన్ రిప్లై ఇచ్చాడు. “థ్యాంక్స్ బడ్డీ.. నేను నీకు చెప్పినట్లుగానే.. ఎంసీజీలో నీతో కలిసి నేను బ్యాటింగ్ కు వస్తా” అని అశ్విన్ అనడం విశేషం. తాను రిటైర్మెంట్ ప్రకటించిన రోజే అశ్విన్ ఆస్ట్రేలియా వదిలి చెన్నై వచ్చేశాడు. అయితే తాను ఉన్నట్లుగానే ఊహించుకో అన్నట్లుగా విరాట్ కు అశ్విన్ సందేశం పంపించాడు. నిజానికి మూడో టెస్టు చివరి రోజు డ్రెస్సింగ్ రూమ్ లో చాలాసేపు విరాట్ కోహ్లితో మాట్లాడాడు అశ్విన్. ఆ వెంటనే కోహ్లి అతనికి హగ్ ఇచ్చాడు. దీంతో అతడు రిటైరవతున్నాడన్న ఊహాగానాలు మొదలయ్యాయి. కాసేపటికే అశ్విన్ తన నిర్ణయాన్ని ప్రకట ించాడు. అవమానాలను భరించలేకే అశ్విన్ ఈ నిర్ణయం తీసుకు న్నాడంటూ అతని తండ్రి షాకింగ్ కామెంట్స్ చేశాడు. అశ్విన్‌కు అవమానం?అయితే అశ్విన్ రిటైర్మెంట్ పై మిశ్రమ స్పందన వచ్చింది. అంతటి లెజెండరీ క్రికెటర్ కు సరైన గౌరవం లభించలేదని, సాదాసీదాగా అశ్విన్ రిటైరైపోయాడని కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ సిరీస్ మధ్యలో ఇలా సడెన్ గా నిర్ణయం ప్రకటించడం సరికాదని గవాస్కర్ లాంటి మాజీ క్రికెటర్లు అన్నారు. మొత్తానికి టెస్టుల్లోనే కాదు ఓవరాల్ గా కూడా టీమిండియా తరఫున అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్లలో కుంబ్లే తర్వాత రెండో స్థానంలో నిలిచిన అశ్విన్ ఓ లెజెండ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. స్వదేశంలో జడేజాతో కలిసి అతడు చేసిన మ్యాజిక్ ఎప్పటికీ మరచిపోలేం. ఇప్పుడతని ఆఫ్ స్పిన్ ను భారత క్రికెట్ అభిమానులు చాలా మిస్ అవుతారు. అతడు లేడన్న ధీమా ప్రత్యర్థి జట్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. మరి అంతటి ప్లేయర్ స్థానాన్ని భర్తీ చేస్తుందో చూడాలి.

# తెలంగాణ ఉత్కంఠ గెలుపు



**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** సరూర్‌నగర్ స్టేడియం వేదికగా జరుగుతున్న 49వ జాతీయ సబ్‌జూనియర్ బాస్కెట్‌బాల్ టోర్నీలో తెలంగాణ సత్తాచాటింది .గురు వారం జరిగిన పోరులో రాష్ట్ర బాలికల టీమ్ 53-52తో చండీగఢ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో తెలంగాణ తరఫున మైత్రి (20), చైత్ర (17), ఆరాధ్య (8) ఆకట్టుకున్నారు. చండీగఢ్ జట్టులో స్మయ(24), జియా(18) రాణించారు.

# ఇండియాను వదిలేస్తున్న విరాట్ కోహ్లి.. భార్యాపిల్లలతో కలిసి లండన్‌కు షిఫ్ట్.. కన్ఫమ్ చేసిన కోచ్



టీమిండియా మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి శాశ్వతంగా ఇండియాకు గుడ్ బై చెప్పనున్నాడు. తన భార్య అనుష్క శర్మ, పిల్లలు వామికా, అకాయ్ లతో కలిసి లండన్ కు షిఫ్ట్ అవబోతున్నాడని అతని చిన్ననాటి కోచ్ రాజ్ కుమార్ శర్మ వెల్లడించాడు. ఈ మధ్యకాలంలో విరాట్ చాలా వరకు లండన్ లోనే కనిపించిన విషయం తెలిసిందే. అతని తనయుడు అకాయ్ కూడా అక్కడే జన్మించాడు. ఇండియాను వదిలేస్తున్న విరాట్ కోహ్లివిరాట్ కోహ్లి అంటే ఇండియా క్రికెటర్ అని మనం గొప్పగా చెప్పుకుంటాం. అయితే అది రిటైర్మెంట్ వరకు మాత్రమే అంటూ అతని చిన్ననాటి కోచ్ రాజ్ కుమార్ శర్మ చెప్పడం గమనార్హం. విరాట్ త్వరలోనే శాశ్వతంగా లండన్ కు షిఫ్ట్ కానున్నట్లు అతడు వెల్లడించాడు. అందుకు రంగం సిద్ధం చేసుకునేందుకే ఈ ఏడాదిలో అతడు చాలా వరకు లండన్ లోనే కాలం వెళ్లదీసినట్లు ఇప్పుడు అర్థమవుతోంది. ఈ ఏడాది మొదట్లోనే అతనికి అకాయ్ అనే కొడుకు లండన్ లోనే జన్మించిన విషయం తెలిసిందే. ఇప్పటికే విరాట్, అనుష్కకు లండన్ లో ఓ ఇల్లు కూడా ఉంది. “అవును. విరాట్ కోహ్లి తన భార్య అనుష్క, పిల్లలతో కలిసి లండన్ కు షిఫ్ట్ అవుదామని అనుకుంటున్నాడు. త్వరలోనే ఇండియా వదిలి వెళ్లనున్నాడు. అయితే ప్రస్తుతానికైతే అతడు క్రికెట్ కాకుండా ఎక్కువ భాగంగా తన కుటుంబంతోనే గడుపుతున్నాడు” అని దైనిక్ జాగరన్ తో రాజ్ కుమార్ శర్మ చెప్పాడు. లండన్‌లో అందుకేనా చక్కర్లు?2024లో విరాట్ చాలా వరకు లండన్ లోనే కనిపించాడు. ఫిబ్రవరి 15న అతనికి కొడుకు పుట్టిన విషయం తెలిసిందే. దీంతో ఇంగ్లండ్ తో టెస్టు సిరీస్ కు దూరమయ్యాడు. జూన్ లో జరిగిన టీ20 వరల్డ్ కప్ కోసం తిరిగి టీమిండియాతో చేరాడు. అది ముగియగానే మరోసారి యూకేకు వెళ్లాడు. శ్రీలంకతో వన్డే సిరీస్ ఆడినా అది ముగిసిన తర్వాత మళ్లీ లండన్ వెళ్లడం విశేషం. ఆగస్టు వరకు అతడు అక్కడే ఉన్నాడు. బంగ్లాదేశ్ తో సిరీస్ కోసం ఇండియాకు వచ్చిన అతడు.. అప్పటి నుంచీ అక్కడే ఉన్నాడు. ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం కోహ్లి ఆస్ట్రేలియాలో ఉన్న విషయం తెలిసిందే. అనుష్క, పిల్లలు కూడా అతనితోనే ఉన్నారు. నాలుగో టెస్టు కోసం మెల్‌బోర్న్ వెళ్లిన సందర్భంలో అక్కడి ఆస్ట్రేలియా జర్నలిస్టుతో కోహ్లి వీళ్ల విషయంలోనే గొడవకు దిగాడు. తన పిల్లలతో కలిసి ఉన్న సమయంలో తన అనుమతి లేకుండా వీడియోలు, ఫొటోలు ఎందుకు తీస్తున్నారంటూ వాళ్లను ప్రశ్నించాడు. అలాంటిదేమీ లేదని తేలడంతో విరాట్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కోహ్లి ఇప్పట్లో రిటైర్ అవడు: కోచ్ఇక విరాట్ కోహ్లి ఇప్పట్లో రిటైరవడని కూడా కోచ్ రాజ్ కుమార్ శర్మ తెలిపాడు. 2027 వన్డే వరల్డ్ కప్ వరకూ కొనసాగే అవకాశం ఉన్నట్లు చెప్పాడు. “తన కెరీర్లో విరాట్ కోహ్లి బెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో సెంచరీ కూడా చేశాడు. తర్వాత రెండు మ్యాచ్ లలో మరో రెండు సెంచరీలు చేస్తాడని నమ్ముతున్నాను. తన గేమ్ ను ఎప్పుడూ ఎంజాయ్ చేసిన ప్లేయర్ అతడు. ఏ ప్లేయర్ అయినా తన గేమ్ ఎంజాయ్ చేస్తే తన బెస్ట్ ఇస్తాడు. విరాట్ ఫామ్ పై ఆందోళన లేదు” అని శర్మ అన్నాడు. అశ్విన్ రిటైర్మెంట్ తో నెక్ట్స్ రోహిత్, విరాట్ రిటైరవుతారన్న వార్తలు వస్తున్నాయి. అయితే రాజ్ కుమార్ మాత్రం కోహ్లి ఇప్పట్లో రిటైరవడని కాన్ఫిడెంట్ గా చెబుతున్నాడు. “విరాట్ ఇప్పటికీ చాలా ఫిట్ గా ఉన్నాడు. రిటైరయ్యే వయసు కాదు. మరో ఐదేళ్లు ఆడగలడు. 2027వరల్డ్ కప కూడా ఆడతాడు. విరాట్ తో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. అతన్ని 10 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచీ చూస్తున్నాను. అందుకే విరాట్ లో ఇప్పటికీ చాలా క్రికెట్ మిగిలి ఉందని చెప్పగలను” అని రాజ్ కుమార్ అన్నాడు.


# గూగుల్ లో మళ్లీ లే ఆఫ్స్‌బీ ఆ కేటగిరీలో 10% ఉద్యోగాల కోత

డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్లతో సహా మేనేజిరియల్ రోల్స్ లో 10 శాతం ఉద్యోగాలను తగ్గించనున్నట్లు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ శుక్రవారం ప్రకటించారు. ఓపెన్ ఏఐ వంటి సంస్థల నుంచి కృత్రిమ మేధ లో పెరుగుతున్న పోటీ నేపథ్యంలో గూగుల్ తో పాటు పలు కంపెనీలు లే ఆఫ్స బాట పడుతున్నాయి. మేనేజిరియల్ కేటగిరీలో..గూగుల్ గత కొన్ని సంవత్సరాలుగా సంస్థాగతంగా మార్పులు చేస్తోందని, అందులో భాగంగానే మ్యాన్ పవర్ ను తగ్గించి, సంస్థ కార్యకలాపాలను సమర్ధవంతం, సరళతరం చేసే ప్రయత్నాలు చేస్తోందని సుందర్ పిచాయ్ చెప్పినట్లు పేరు వెల్లడించడానికి ఇష్టపడని వ్యక్తులు తెలిపారు. తమకు మీడియాతో మాట్లాడటానికి అధికారం లేనందున తమ పేర్లు చెప్పలేమని వారు కోరారు. తాజా



లే ఆఫ్ ప్రతిపాదనలో మేనేజర్లు, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్లలో 10 శాతం కోత విధించినట్లు సుందర్ పిచాయ్ తెలిపారని వారు చెప్పారు. ఆ 10% లో కొందరిని వేరే బాధ్యతల్లోకి తీసుకున్నారు. కొందరిని పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగించారు. గత కొన్నేళ్లుగా ఎఫిషియెన్సీ డ్రైవ్ లో..గత కొన్నేళ్లుగా గూగుల్ సంస్థ ఎఫిషియెన్సీ డ్రైవ్ లో ఉంది. గూగుల్ 20% మరింత సమర్థవంతంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని సెప్టెంబర్ 2022 లో పిచాయ్ స్పష్టం చేశారు. ఆ తరువాత, 2023 జనవరిలోనే కంపెనీ నుంచి 12,000 ఉద్యోగాలను తొలగించారు. ఇది కంపెనీ చరిత్రలోనే అత్యధిక మందిని తొలగించిన లే ఆఫ్. ఓపెన్‌ఏఐ వంటి ఏఐ ప్రత్యర్థులు గూగుల్ సెర్చ్ బిజినెస్ కు ముప్పుగా పరిణమించిన నేపథ్యంలో గూగుల్ ఈ నిర్ణయాలు తీసుకుంటోంది. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లుగూగుల్ తన ప్రధాన వ్యాపారాల్లో జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లను చొప్పించడం ద్వారా ఇతర ఏఐ కంపెనీలను ఎదుర్కొంటోంది. ఓపెన్‌ఏఐ వంటి ఏఐ సంస్థల దూకుడును అధిగమించడానికి గూగుల్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందులో భాగంగానే, కొత్త ఏఐ వీడియో జనరేటర్, దాని ఆలోచనా విధానాన్ని చూపించే “రీజనింగ్” మోడల్తో సహా కొత్త జెమినీ మోడళ్లను ప్రారంభించింది.

# ఆస్ట్రేలియా సంచలన నిర్ణయం.. యువ బ్యాటర్‌కు జట్టులో చోటు



మెల్‌బోర్న్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరగనున్న తుది రెండు టెస్టులకు సంబంధించిన జట్టును ఆస్ట్రేలియా ప్రకటించింది. 15 మంది సభ్యుల వివరాలను ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా.. సంచలన నిర్ణయం తీసుకున్నది. కొత్తగా ప్రకటించిన జట్టు సభ్యుల్లో 19 ఏళ్ల యువ బ్యాటర్ సామ్ కొంటాస్‌కు చోటు కల్పించింది. ఆ టీనేజ్ బ్యాటర్ ఆస్ట్రేలియా క్రికెట్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తున్నాడు. సుమారు 70 ఏళ్ల తర్వాత టెస్టు క్రికెట్‌లో చోటు దక్కించుకున్న ఆస్ట్రేలియా ప్లేయర్‌గా కొంటాస్ రికార్డు సొంతం చేసుకున్నాడు. మెల్‌బోర్న్, సిడ్నీల్లో జరిగే టెస్టుల్లో అతను ఆడే అవకాశాలు ఉన్నాయి. తొలి మూడు టెస్టులకు ఓపెనర్‌గా బరిలోకి దిగిన నాథన్ మెక్‌స్వీనేను జట్టు నుంచి తొలగించారు. అతను ఆరు ఇన్నింగ్స్‌లో కేవలం 72 రన్స్ మాత్రమే చేశాడు. దీంతో మెక్‌స్వీనేపై వేటు వేశారు. కొత్తగా ప్రకటించిన బృందంలో ఆల్‌రౌండర్ బ్యూ వెబ్‌స్టర్, పేస్ బౌలర్ సీన్ అబ్బాట్, జై రిచర్డ్‌సన్ కూడా ఉన్నారు. భారత్‌తో జరిగిన మూడు టెస్టుల నుంచి కేవలం మెక్‌స్వీనేను మాత్రమే ఆస్ట్రేలియా వదులుకున్నది. ఒకవేళ తుది జట్టుకు కొంటాస్ ఎంపిక అయితే, అప్పుడు ప్యాట్ కమ్మిన్స్ తర్వాత టెస్టు అరంగేట్రం చేసిన అతిపిన్న వయసున్న ఆసీస్ క్రికెటర్‌గా అతను రికార్డు క్రియేట్ చేయనున్నారు. ఇటీవల ఆస్ట్రేలియా ప్రైమ్‌మినిస్టర్స్ లెవన్ జట్టుతో పాటు ఐసీసీ మెన్స్ అండర్ 19 క్రికెట్ వరల్డ్‌కప్‌లోనూ కొంటాస్ అత్యద్భుత ప్రదర్శన కనబరిచాడు. రై రిచర్డ్‌సన్, సీన్ అబ్బాట్‌లను కూడా 15 మంది బృందంలోకి తీసుకున్నారు.

# విజయ్ సేతుపతి వాథియార్‌గా మెప్పించాడా..? వెట్రిమారన్ విడుదల పార్ట్ 2 టాక్ ఎలా ఉందంటే..?

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వాస్తవ సంఘటనలను సిల్వర్ స్క్రీన్‌పై కండ్లకు కట్టినట్టు చూపించే అతికొద్ది దర్శకుల్లో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ అడవి బిడ్డలైన గిరిజనులకు, పోలీసులకు మధ్య నడిచే పోరాటం నేపథ్యంలో తెరకెక్కిన ఫ్రాంచైజీ ప్రాజెక్ట్‌లో వచ్చిన సీక్వెల్ విడుదల పార్ట్ 2 విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో నటించగా.. సూరి, మంజు వారియర్‌కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా నేడు గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలైంది. మరి నెట్టింట ఈ సినిమాపై టాక్ ఎలా ఉందో ఓ లుక్కేద్దామా..



నెట్టింట టాక్, రివ్యూ ఇలా..ఫస్ట్ హాఫ్ యావరేజ్ నుంచి బాగుంది. బలమైన సన్నివేశాలు, బ్యాంగర్‌తో మొదలైంది. విజయ్‌సేతుపతి ఫ్లాష్‌బ్యాక్.. సమకాలనీ అంశాలతో సాగే సీన్లు 15 నిమిషాలపాటు ఉంటాయి. విప్లవాత్మక అంశాలను ఎక్కువగా చూపించడం వల్ల సన్నివేశాలు సాగదీతగా అనిపిస్తాయి. ఇక విజయ్ సేతుపతి చాలా సన్నివేశాల్లో తన పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టేశాడు. మంజువారియర్, కెన్ కరుణాస్, కిశోర్ నటన బాగుంది. విజయ్ సేతుపతి ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్.. వాథియార్ ఎదుగుదలకు కారణాలతో బలంగా చూపించబడ్డాయి. విరామ సమయానికి ఫస్ట్ హాఫ్ పోరాటం ప్రారంభం మాత్రమే..అసురన్‌లో అదిరిపోయే పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టిన కెన్ కరుణాస్.. వెట్రిమారన్ విడుదలైలో చేశాడు.

# ఆ ప్రేమ పేజీ తీయనా.. ప్రేయసి జ్ఞాపకాలను భార్యతో పంచుకుంటున్న వెంకటేశ్



'నాలైఫ్‌లోనున్న ఆ ప్రేమ పేజీ తీయనా.. పేజీలో రాసున్న అందాల ఆ పేరు మీనా.. ట్రైనర్‌గా నేనుంటే ట్రైనీగా వచ్చిందా కూనా.. వస్తునే వెలుగేదో నింపింది ఆ కళ్లలోనా.. చిత్రంగా ఆ రూపం.. చూపుల్లో చిక్కిందే.. మత్తిచ్చే ఓ ధూపం.. ఊపిరిలో జల్లిందే..' ఈ సాహిత్యం వింటే ప్రేమించిన అమ్మాయిని గుర్తు చేసుకుంటూ అబ్బాయి పాడే పాట అని ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు. అయితే.. దర్శకుడు అనిల్ రావిపూడి ఇంకాస్త కొత్తగా ఆలోచించాడు.తన ప్రేయసి జ్ఞాపకాలను భార్యతో పంచుకుంటూ భర్త పాడే పాటగా దీన్ని చిత్రీకరించాడు. ఆ భర్త విక్టరీ వెంకటేశ్ కాగా.. భార్య ఐశ్వర్య రాజేశ్. ఇక ప్రేయసి ఎవరో తెలిసిందేగా.. మీనాక్షి చౌదరి. రానున్న సంక్రాంతికి సందడి ఏ స్థాయిలో ఉండనుందో ఈ పాటతో చెప్పేశారు 'సంక్రాంతికి వస్తున్నాం' టీమ్. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, తొలిపాటగా విడుదలైన 'గోదారి గట్టు'కు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో గురువారం విడుదలైన ఈ రెండో పాట.. తొలిపాటను మించేలా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో స్వరపరచి, ప్రణవి ఆచార్యతో కలిసి ఆలపించారు. వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది. ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి.

# అల్లరి నరేశ్ వన్‌మ్యాన్ షో.. బచ్చలమల్లి సినిమా రివ్యూ

కామెడీ సినిమాతో ఎంట్రీ ఇచ్చి, కామెడీ సినిమాలతో ఎదిగినా.. అల్లరి నరేశ్ నటుడిగా గుర్తింపు తెచ్చినవి మాత్రం ఎమోషనల్ కథలే. నేను, గమ్యం, శంభోశివశంభో, పోరాలీ(తమిళం), నాంది, ఉగ్రం.. సినిమాలే అందుకు ఉదాహరణ. ఈ శుక్రవారం విడుదలైన 'బచ్చలమల్లి' కూడా ఆ తరహా కథే. 'బచ్చలమల్లి' అనే నిజజీవిత పాత్రను ప్రేరణగా తీసుకొని సుబ్బు మంగాదేవి రాసిన ఈ కథపై విడుదలకు ముందే అంచనాలు మొదలయ్యాయి.పైగా ప్రచారంలో భాగం అల్లరి నరేశ్ మాట్లాడుతూ.. 'గమ్యం'లో గాలిశీను పాత్ర మీకెలా గుర్తుండిపోయిందో.. 'బచ్చలమల్లి' కూడా ఓ పదేళ్ల పాటు మీ హృదయాల్లో అలా గుర్తుండిపోతుంది' అన్నారు. విడుదలకు ముందు చిత్రబృందం ఈ సినిమా విజయంపై ఎంతో కాన్ఫిడెంట్‌ని కనబరిచారు. మరి వారందరి అంచనాలను 'బచ్చలమల్లి' అందుకున్నాడా? జనం మెచ్చేలా 'బచ్చలమల్లి' తెరకెక్కిందా? అనే ప్రశ్నలకు సమాధానం కావాలంటే.. ముందు కథలోకెళ్లాలి.కథ :బచ్చలమల్లి(అల్లరి నరేశ్).. తాగుబోతు.. తిరుగుబోతు.. పొగరుబోతు. వీటికితోడు మూర్తీభవించిన మూర?త్వం.. మొత్తంగా దుర్వ్యసనాలన్నీ మనిషిరూపం తీసుకుంటే అదే




'బచ్చలమల్లి'. నిజానికి తను టెన్త్‌లో జిల్లా ఫస్ట్. కానీ తనెంతో ప్రేమించే తన తండ్రి(బలగం జయరాం) వేరే స్త్రీతో సంబంధం పెట్టుకొని.. తన తల్లినీ, కుటుంబాన్నీ వదిలి వెళ్లిపోయాడన్న కసితో.. తండ్రినేం చేయలేక, తనకు తాను శిక్ష విధించుకున్నాడు. దుర్వ్యసనాలకు బానిసగా మారతాడు. తండ్రిని బద్ధ శత్రువుగా చూస్తుంటాడు. దగ్గరకు రావాలని తండ్రి ప్రయత్నించినా పురుగును చూసినట్టు చూస్తుంటాడు. ట్రాక్టర్ నడుపుతూ, వచ్చిన ఆదాయంలో కొంత ఇంట్లో ఇచ్చి, మిగతా డబ్బుతో తాగుతూ బాధ్యత లేకుండా తిరుగుతుంటాడు. అలాంటి బచ్చలమల్లి జీవితంలోకి కావేరి(అమృత అయ్యర్) ప్రవేశిస్తుంది. తనతో అద్భుతమైన జీవితాన్ని ఊహించుకుంటాడు. అందుకోసం ప్రయత్నాలు కూడా మొదలుపెడతాడు. దుర్వ్యసనాలన్నింటినీ వదిలేస్తాడు.. కానీ మూర?త్వాన్ని మాత్రం వదలడు. ఆ మూర?త్వం వల్ల తను ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కోవలసివచ్చింది? తండ్రీకొడుకుల కథ ఎలాంటి మలుపు తీసుకుంది? కావేరితో ప్రేమకథ సుఖాంతం అయ్యిందా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.శ్లేషణ :మూర?త్వంతో దిద్దుకోలేని తప్పులు చేసిన ఇద్దరు తండ్రీకొడుకుల కథ ఇది. కుటుంబాన్ని వదిలి దిద్దుకోలేని ఒకేఒక్క తప్పు తండ్రి చేస్తే.. జీవితానికి సంబంధించిన ప్రతి విషయంలోనూ దిద్దుకోలేని తప్పులు చేస్తూనే ఉన్న మూరు?డు బచ్చలమల్లి. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకునే ఇలాంటి వ్యక్తులు సమాజంలో చాలామంది మనకు తారసడుతుంటారు. వారందరికీ ఈ సినిమా ఓ పాఠం. వెనక్కెళ్లి సరిచేసుకోలేని తప్పులు చేయకూడదని సమాజానికి అద్భుతమైన సందేశం ఇచ్చాడు ఈ సినిమా ద్వారా దర్శకుడు సుబ్బు మంగాదేవి.

# టార్గెట్ దంగల్, బాహుబలి అంటున్న అల్లు అర్జున్ .. పుష్ప 2 ది రూల్ రికార్డు వసూళ్లు ఇవే..!



భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్తిండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది.పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు.మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు పోషించారు.

## ఈ ఏడాది ఎక్కువ మంది చూసిన సినిమా ఇదే.. ఆ హారర్ కామెడీ మూవీ రికార్డు బ్రేక్..

పుష్ప 2 రికార్డుల పరంపర కొనసాగుతూనే ఉంది. బాక్సాఫీస్ దగ్గరే కాదు.. వేర్వేరు రికార్డులు ఈ సినిమా సొంతమవుతున్నాయి. తాజాగా బుక్ మై షో ప్రకారం 2024లో ఎక్కువ మంది చూసిన సినిమాగా నిలవడం విశేషం. నిజానికి ఈ ఏడాది టాలీవుడ్, బాలీవుడ్ లలో ఎన్నో పెద్ద సినిమాలు రిలీజయ్యాయి. బాక్సాఫీస్ దగ్గర హెూరాహెూరీ ఫైట్ సాగింది. చివరికి లేట్ గా వచ్చినా పుష్ప 2 అంతకుముందు వచ్చిన అన్ని సినిమాలను వెనక్కి నెట్టేసింది.బుక్ మై షో ఎక్కువ మంది చూసిన సినిమా2024 త్వరలోనే ముగుస్తోంది. క్యాలెండర్ మారబోతోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జరిగిన వాటిని నెమరేసుకోవడం సహజమే. అలా బుక్ మై షో కూడా పేరుతో ఇయర్ ఎండ్ రిపోర్టును రిలీజ్ చేసింది. ఇందులో పుష్ప 2 ఈ ఏడాది ఎక్కువ మంది చూసిన సినిమా అని బుక్ మై షో అనౌన్స్ చేయడం విశేషం.బాలీవుడ్ లో ఈ ఏడాది రికార్డులు తిరగరాసిన హారర్ కామెడీ మూవీ స్త్రీ2ని వెనక్కి నెట్టింది. శుక్రవారం (డిసెంబర్ 20) బుక్ మై షో ఈ రిపోర్టు రిలీజ్ చేసింది. దీని ప్రకారం పుష్ప 2 మూవీ 10.8 లక్షల సోలో వ్యూయర్స్ ని సొంతం చేసుకున్నట్లు తెలిపింది. నిజానికి రిలీజ్ కు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ లోనూ ఈ బుక్ మై షోలో పుష్ప 2 పలు రికార్డులను క్రియేట్ చేసింది.ఇక ఏడాదిలో ఒక రోజు అత్యధిక టికెట్లు అమ్ముడైన రికార్డు నవంబర్ 1 అని బుక్ మై షో తెలిపింది. ఆ రోజు రికార్డు స్థాయిలో ఏకంగా 2.3 మిలియన్ల టికెట్లు అమ్ముడైనట్లు వెల్లడించింది. ఈ ఏడాది రీరిలీజ్ అయిన సినిమాలకు కూడా టికెట్ల అమ్మకాలు భారీగా ఉన్నట్లు చెప్పింది.మ్యూజిక్ షోల హవాఇక 2024లో లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్ లకు కూడా భారీగా డిమాండ్ ఏర్పడినట్లు తాజా బుక్ మై షో రిపోర్టు స్పష్టం చేసింది. ఈ ఏడాది మొత్తంగా 319 నగరాల్లో జరిగిన 30,687 లైవ్ ఈవెంట్ల టికట్లను బుక్ ఉంచింది.



## పుష్ప 2 కాదు.. ఈ ఏడాది అత్యధిక లాభాలు వచ్చిన తెలుగు సినిమా ఏదో తెలుసా?

తెలుగు సినిమా మరచిపోలేని ఏడాది 2024. మొత్తం ప్రపంచమే టాలీవుడ్ వైపు చూసేలా హనుమాన్, కల్కి 2898 ఏడీ, పుష్ప 2 లాంటి సినిమాలు బాక్సాఫీస్ రికార్డులను తిరగరాశాయి. ముఖ్యంగా డిసెంబర్ 5న రిలీజైన పుష్ప 2 మూవీ అయితే ఇప్పటి వరకూ ఉన్న అన్ని బాక్సాఫీస్ రికార్డులను బ్రేక్ చేస్తోంది. మరి 2024లో అత్యధిక లాభాలు ఆర్జించిన తెలుగు మూవీ ఏది? అందరూ అనుకుంటున్నట్లు పుష్ప 2 అయితే కాదు.అత్యధిక లాభాలు వచ్చిన తెలుగు సినిమా2024లో అత్యధిక లాభాలు వచ్చిన తెలుగు సినిమా హనుమాన్. ఈ జాబితాలో పుష్ప 2 మూడో స్థానంలో ఉండటం విశేషం. ఏకంగా రూ.500 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొందిన ఈ సినిమా 14 రోజుల్లో రూ.988 కోట్ల షేర్ సాధించింది. అయితే బడ్జెట్ కంటే 97.75 శాతం అధికంగా వచ్చాయి. ఇవే ఆ మూవీ తొలి రెండు వారాల్లో సాధించిన లాభాలు. 15, 16 రోజులు కూడా కలుపుకుంటే ఈ లాభాలు 100 శాతం దాటుతాయి. అయినా కూడా 2024లో అత్యధిక లాభాలు ఆర్జించిన మూవీగా పుష్ప 2 నిలవదు. బడ్జెట్, లాభాల పరంగా చూస్తే అత్యధిక శాతం లాభాలు పొందిన మూవీ హనుమాన్. ఈ మూవీకి రూ.201 కోట్ల షేర్ లభించింది. అంటే ఏకంగా 235 శాతం లాభాలు అన్నమాట. హనుమాన్ తర్వాత సిద్దూ జొన్నలగడ్డ నటించిన టిల్లూ స్క్వేర్ రెండో స్థానంలో ఉంది.




## ఈవెంట్‌లో హ్యాపీగా అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్.. పుకార్లకు ఫుల్‌స్టాప్ పడినట్టే..!

బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీ కపుల్స్‌లో టాప్‌లో ఉంటారు అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్ సిల్వర్ స్క్రీన్‌పై పలు సినిమాల్లో మెరిసిన ఈ ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారని తెలిసిందే. వీరి కూతురు ఆరాధ్య. అయితే ఐష్-అభిషేక్ విడిపోతున్నారంటూ సోషల్ మీడియాలో కొన్నాళ్లుగా పుకార్లు షికారు చేస్తున్నాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.ఇటీవల జరిగిన అనంత్ అంబానీ వెడ్డింగ్ ఈవెంట్‌కు ఐశ్వర్యారాయ్ తన కూతురుతో కలిసి సింగిల్‌గా హాజరవడంతో.. ఐష్ అత్తవారింట్లో మనస్పర్థలు రావడం కారణంగా తన భర్త అభిషేక్ బచ్చన్ ఇంటి నుంచి బయటకు వచ్చి విడిగా ఉంటోందంటూ వార్తలు హల్ చల్ చేశాయి.ఈ నేపథ్యంలో ఇప్పటికే అభిషేక్ బచ్చన్ ఓ ఇంటర్వ్యూలో తన వెడ్డింగ్ రింగ్‌ను చూపిస్తూ.. క్షమించండి.. నేనిప్పటికీ పెళ్లి చేసుకునే ఉన్నా.. అంటూ రిప్లై ఇచ్చి విడాకుల రూమర్లకు చెక్ పెట్టేశాడు. అయితే ఆరాధ్య ముంబై ధీరూభాయ్ అంబానీ స్కూల్‌లో చదువుతుండగా.. తాజాగా ఈ స్కూల్ వార్షికోత్సవంలో బీటౌన్ సెలబ్రిటీలు సందడి చేశారు. ఈ గ్యాంగ్‌లో అభిషేక్ బచ్చన్-ఐశ్వర్యారాయ్ కలిసి కనిపించారు.ఈ స్టార్ కపుల్ హాయిగా నవ్వుతూ కనిపించారు. అమితాబ్ బచ్చన్ కూడా ఈవెంట్‌లో సందడి చేశారు. మొత్తానికి ఐష్-అభిషేక్ కలిసి కనిపించి తమపై వస్తున్న పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని వైవాహిక జీవితాన్ని సాఫీగా కొనసాగిస్తున్నారని తాజా ఫొటోలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.



## సూపర్ స్టైలిష్‌గా సోహైల్‌ఖాన్.. కల్యాణ్‌రామ్ 21లో పాత్ర ఏంటో మరి..?




బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్‌కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ మెంట్ పోస్టర్ లాంచ్ చేశారని తెలిసిందే. ఇందులో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలు చూడొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్‌ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా మేకర్స్ సోహైల్‌ఖాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ ఒకటి విడుదల చేశారు.ఈ చిత్రంతో సోహైల్ ఖాన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీలో సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది.ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం మేకర్స్ ఏకంగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ సాగనుందట.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861